**WANTED REPORTER**

వాయిస్ టుడే దిన పత్రికకు మరియు
వాయిస్ టుడే ఛానల్‌కు జిల్లా ఇన్చార్జిలు,
నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు
మున్సిపల్, మండల్ రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి
7386416560, 9491006518



# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, ఏప్రిల్ 26, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD




## కాంగ్రెస్‌లో చేరిన గుండు సుధారాణి

**వరంగల్:** అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల ముందు నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఎంపీలు, - 2వ పేజీలో



## నేడు గన్‌పార్క్‌కు నేనొస్తున్నా.. దమ్ముంటే నువ్వా రా

**'రాజీనామా'పై సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్**

**మాట మీద నిలబడే వాడివి అయితే..**

**నువ్వా రా.. రాకుంటే.. తోకముడిచినట్లే..**

**మెదక్‌జోన్/హైదరాబాద్:** రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. 'మెదక్ నుంచి రేవంత్‌రెడ్డికి మరోసారి చాలెంజ్ చేస్తున్నా.. శుక్రవారం ఉదయం 10గంటలకు అసెంబ్లీ ముందున్న అమరవీరుల స్తూపం దగ్గరికి నేను రాజీనామా పత్రంతో వస్తున్నా.. దమ్ముంటే నువ్వా అక్కడికి రా. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసేది నిజమైతే.. బాండ్ పేపర్ల మీద రాసిన గ్యారంటీలు అమలు చేసే మాట నిజమైతే.. గన్‌పార్కు వద్దకు రా.. ఇద్దరం రాజీనామా లేఖలను మేధావుల చేతు ల్లో పెడదాం. ఆగస్టు 15లోపు రుణమాఫీ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను మేధావులు తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒకవేళ అమలుకాకపోతే నీ రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇస్తా రు.. నువ్వు సిద్ధమా? కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి తోకముడిచినట్లే'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మెదక్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో హరీశ్ ప్రసంగించారు. కాగా, స్పీకర్ ఫార్మాట్‌లో హరీశ్ రాజీనామా పత్రం సిద్ధం చేసుకున్నారు. దీంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు

# సంజయ్‌కు జయము జయము

**కరీంనగర్ వార్ వన్ సైడేనా?**

**కరీంనగర్ ముక్కోణపు పోరులో ఆయనకే మొగ్గు?**

**ఓసీలకు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్, కాంగ్రెస్**

**ఈ పార్టీల అభ్యర్థులిద్దరిదీ ఒకే సామాజికవర్గం**

**బీజేపీ నుంచి బరిలో బీసీ నేత బండి సంజయ్**

**కాంగ్రెస్ రెడ్డికి కేటాయించి ఉంటే పరిస్థితి వేరు**

**ముగ్గురు అభ్యర్థులూ వేర్వరు వర్గాల వారు అయ్యేవారు**

**హస్తం పార్టీ అభ్యర్థి రెడ్డి అయితే పోటీ సంక్లిష్టం**

**తాజా పరిణామాలతో బండి సంజయ్ వైపు బీసీలు**

**వర్గీకరణ హామీతో మాదిగలు కమలంకేసి మొగ్గు**

**అన్నీ బండికి కలిసొచ్చే సమీకరణాలుగా అభిప్రాయం**



వాయిస్ టుడే ప్రతినిధి, హైదరాబాద్

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో, అత్యంత కీలకమైన కరీంనగర్ స్థానం లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కు సానుకూల పవనాలు వీస్తున్నాయా? మిగతా రెండు ప్రధాన పార్టీలు ఆయనకు పరోక్షంగా మేలు చేశాయా? సామాజిక వర్గాల సమీకరణాలను పట్టించుకోకుండా ముందుకెళ్లిన ఆ పార్టీలకు చేదు ఫలితం ఎదురవనుందా?.. వీటన్నిటికీ ఔననే సమాధానం ఇస్తున్నారు రాజకీయ పరిశీలకులు. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపికలో చేసిన పొరపాటు సంజయ్ కు వరంగా మారిందని చెబుతున్నారు. దీంతో ముక్కోణపు పోటీ తప్పదనుకున్న చోట.. గెలుపు ఏకపక్షం అయిందని వివరిస్తున్నారు.

**రెండు పార్టీల టికెట్లూ ఓసీ వెలమలకే**

కరీంనగర్ వంటి ఉద్యమాల గడ్డలో, చైతన్యవంతమైన ప్రాంతంలో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ వెలమ సామాజిక వర్గం నేతలకే టికెట్లు కేటాయించాయి. మొన్నటివరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానానికి చాలా సన్నిహితుడైన, బంధువు కూడా అయిన మాజీ ఎంపీ వినోద్ రావును మరో సారి బరిలో దింపింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు అందుకున్న కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు నామినేషన్ల దాఖలు గడువు రెండు రోజుల్లో ముగుస్తుందనగా, వెలమ సామాజిక వర్గానికి చెందిన వెలిచాల రాజేందర్ రావును అభ్యర్థిగా ప్రకటించింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ అత్యంత ఆలస్యంగా అభ్యర్థిని వెల్లడించడం వెనుక సామాజిక సమీకరణాలే కారణమని స్పష్టమవుతోంది.

**సంజయ్‌కు పరోక్షంగా మేలు?**

బండి సంజయ్ వంటి నాయకుడు, అందులోనూ బలమైన బీసీ మున్నూరు కాపు వర్గానికి చెందిన అభ్యర్థికి పోటీగా వెలమ నేతలకు టికెట్లివ్వడం వ్యూహాత్మకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన పొరపాటేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ విషయాన్ని పక్కనపెట్టి కాంగ్రెస్ టికెట్ గనుక మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ఇచ్చి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని పేర్కొంటున్నారు. సామాజికవర్గ పరంగా తక్కువ ఓట్లు ఉన్నప్పటికీ, అత్యధిక శాతం ఓటర్లను ఆకర్షించగల రెడ్డి వర్గం అభ్యర్థికి టికెట్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ కు ఇబ్బందిగా మారనుందని విశ్లేషిస్తున్నా రు. ఇద్దరు ఓసీ (వెలమ) అభ్యర్థులు.. బీసీ నేతను ఎదుర్కొనడం ఓటర్లను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. కాంగ్రెస్ గనుక రెడ్డి లేదా ఇతర వర్గానికి చెందిన అభ్యర్థికి టికెట్ ఇచ్చి ఉంటే అప్పుడూ మూడు పార్టీల నుంచి వేర్వేరు వర్గాల వారు పోటీ చేసినట్లు అయ్యే దని.. అప్పుడు పరిస్థితి మరో రకంగా ఉండేదని వివరిస్తున్నారు.

**బండిని గెలిపించనున్న బీసీ, ఎస్సీలు?**

కరీంనగర్ బరిలో బండి సంజయ్ గెలుపు అవకాశాలు మరింత సునాయాసం చేసేది బీసీ కార్డు అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలో 5 లక్షల పైగా మున్నూరు కాపులు, పద్మశాలీ,ముదిరాజ్ ఓట్లు ఉన్నాయి. వీరే కాక ఇతర బీసీలూ సంజయ్ వెంట నడవడం ఖాయమని చెబుతున్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణపై స్వయంగా ప్రధాని మోదీ హామీ ఇచ్చినందున మాదిగలు కమల పార్టీ వైపు నిలుస్తున్నారని గుర్తు చేస్తున్నారు. కాగా, కరీంనగర్ నుంచి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగిన సంజయ్.. ఈ సారి కూడా గెలుపొందితే కేంద్రంలో మోదీ ప్రభుత్వంలో మంత్రి అయ్యే చాన్సుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులెవరికీ ఈ అవకాశం దక్కదని చెప్పొచ్చు. ఆ విధంగా చూసినా.. బండి వైపు అత్యధిక శాతం ఓటర్లు నిలుస్తారని విశ్లేషకులు వివరిస్తున్నారు.

# భాజపా అంటే.. బ్రిటిష్ జనతా పార్టీ

**జీహెచ్ఎంసీలో విలీనంతోనే కంటోన్మెంట్ సమస్యల పరిష్కారం**

**అత్తాపూర్, కంటోన్మెంట్ రోడ్‌షోల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, రాజేంద్రనగర్, బోయిన్‌పల్లి:** "వందల ఏళ్ల క్రితం భారతీయులను విభజించి పాలించిన ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలోనే ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రవర్తిస్తున్నారు. సముద్రం పక్కన వ్యాపారం చేసుకుంటామంటూ ఈస్ట్ ఇండియా కంపెనీ గుజరాత్‌లోని సూరత్‌లో ప్రస్థానాన్ని ప్రారంభించి.. భారత్‌ను ఆక్రమించింది. బ్రిటిష్‌వారు పాలించినప్పుడు రిజర్వేషన్లు లేవు. వారి ఆలోచనలనే మోదీ, అమిత్‌షా అమలు చేయాలని చూస్తున్నారు. అందుకే భాజపా అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటిష్ జనతా పార్టీ. ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా హైదరాబాద్‌లోని అత్తాపూర్ చౌరస్తాలో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా అన్నానగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోల్లో ఆయన ప్రసంగించారు.

**నమో అంటే నమ్మించి మోసం..**

"పదేళ్లుగా ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీని నమో అంటున్నారు. నమో అంటే నమ్మించి మోసం చేయడం. రైతుల ఆదాయాన్ని అదానీ, అంబానీ, అమెజాన్ కంపెనీలకు తాకట్టు పెట్టారు. రాష్ట్ర విభజన అంశాల్లో కీలకమైన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయలేదు. రైల్ కోచ్ ఫ్యాక్టరీని కాజీపేట నుంచి లాతూర్‌కు తరలించారు. ట్రిపుల్ ఐటీ ఇవ్వలేదు. ఐటీఐఆర్‌ను రద్దు చేశారు. అతికష్టమ్మీద గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఇచ్చారు.

**ప్రజల పట్ల కేసీఆర్ దుర్మార్గం..**

సీఎంగా తొమ్మిదిన్నరేళ్లు పాలించిన కేసీఆర్... ప్రజల పట్ల



దుర్మార్గంగా ప్రవర్తించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనందుకే ఆయన కారును ప్రజలు కారా?నాకు పంపించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పనిచేసిన సాయన్న విషయంలో కేసీఆర్ అనుచితంగా వ్యవహరించారు. ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించలేదు. ఉద్యమకారుడు గద్దర్.. కేసీఆర్‌ను కలిసేందుకు ప్రగతిభవన్‌కు వెళ్తే నాలుగు గంటలపాటు బయటే నిలబెట్టి వెనక్కి పంపించారు. ప్రగతిభవన్ తలుపులు కేవలం కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకే తెరిచారు. సాయన్న, గద్దర్‌ల ఉసురు తగలడం వల్లే ఎన్నికల్లో కేసీఆర్ ఓడిపోయారు. చేవెళ్లలో మంచివారైన కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇచ్చి.. విశ్వేశ్వర్‌రెడ్డికి ఓట్లు వేయాలంటూ కేసీఆర్ సైగలు చేస్తున్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు తొలగిస్తామంటూ దేశాన్ని భాజపా కలుషితం చేస్తోంది. విశ్వేశ్వర్‌రెడ్డి కుటుంబానికి మంచి చరిత్ర ఉంది. ఆ పార్టీ - మిగతా 2వ పేజీలో

# ఢిల్లీకి ఏటీఎం చేసిన హస్తం పార్టీ

**భారాస.. కాంగ్రెస్ కలిసిపోయాయ్**

**మోదీ ప్రభుత్వంతోనే తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి**

**ఇక్కడ 12 స్థానాల్లో భాజపాను గెలిపించండి**

**4 శాతం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం**

**సిద్దిపేట విశాల జనసభలో అమిత్‌షా**



**సిద్దిపేట:** కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఉంటేనే తెలంగాణలో సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందని భాజపా అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానిగా చేస్తే తెలంగాణలో అవినీతిని అంతం చేస్తారని ప్రకటించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తక్కువ సమయంలోనే తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చిందని విమర్శించారు. రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ కలిసిపోయాయని ఆరోపించారు. భారాస అనేక కుంభకోణాలకు పాల్పడిందన్నారు. ఆ ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్ట్, భూ కుంభకోణాలపై కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం పార్టీ నిర్వహించిన విశాల జనసభలో అమిత్‌షా పాల్గొని ప్రసంగించారు. మెదక్ నుంచి పోటీ చేస్తున్న భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు వేసే ఓటు మోదీని తిరిగి ప్రధానిగా చేసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. "రాష్ట్రంలో 12 స్థానాల్లో భాజపాను గెలిపించండి. మజ్లిస్ పార్టీకి భయపడి భారాస, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించలేదు. కానీ భాజపాకు మజ్లిస్ అంటే భయం లేదు. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచనదినంగా అధికారికంగా నిర్వహిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస ప్రభుత్వాలు ముస్లింలకు అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. ఈ వాటాను రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తాం. దేశ వ్యాప్తంగా మోదీకి 400 సీట్లను ఇవ్వండి. పదేళ్లలో ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపింది. ఐదేళ్లలో రామమందిరం కేసు గెలవడమే కాకుండా అయోధ్యలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన.. విగ్రహప్రతిష్ఠ నిర్వహించి అందరూ జై శ్రీరాం అనేలా చేశాం. మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి కశ్మీర్‌ను శాశ్వతంగా భారతదేశంలో అంతర్భాగం చేసింది" అని అమిత్‌షా వివరించారు.

**ప్రసంగం 9 నిమిషాలే...:** ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన అమిత్‌షా ప్రత్యేక హెలికాప్టర్‌లో సిద్దిపేటకు చేరుకున్నారు. సభ అనంతరం మళ్లీ శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చి భువనేశ్వర్ వెళ్లారు. సిద్దిపేట బహిరంగ సభలో అమిత్‌షా ప్రసంగం దాదాపు 9 నిమిషాలు సాగింది. వాస్తవానికి ఆయన మధ్యాహ్నం 12 గంటలకు రావాలి. 1.55కి వచ్చారు. పది నిమిషాల్లోనే పర్యటన ముగిసింది. ఆలస్యం, భువనేశ్వర్‌లో పార్టీ కార్యక్రమం - మిగతా 2వ పేజీలో

# నినాదాలు తప్ప.. నిధులివ్వని మోదీ

**ఆయన వల్లే తెలంగాణకు అన్యాయం**

**భువనగిరిలో భాజపా, కాంగ్రెస్ కుమ్మక్కు**

**రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి లెక్కలేదు**

**రోడ్‌షోలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్**



**నల్గొండ:** 'మోదీ వల్లే తెలంగాణకు అన్యాయం జరిగింది. భాజపా పదేళ్ల పాలనలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు. తీవ్ర నష్టం జరిగింది. మేకిన్ ఇండియా, సబ్‌కా సాథ్- సబ్‌కా వికాస్, బేటీ బచావో, బేటీ పఢావో లాంటి నినాదాలు తప్ప మోదీ రాష్ట్రానికి నిధులిచ్చింది లేదు. దేశవ్యాప్తంగా దళితులు, మహిళలపై దాడులు, నిరుద్యోగం, పేదరికం పెరిగాయి. 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఏ ఒక్కటీ నింపలేదు. భాజపా ఓట్ల కోసం వస్తుంటే.. కాంగ్రెస్ ఒట్లతో వస్తోంది. యువత, రైతులు, మహిళలు ఆలోచించి పరిణతితో భారాసకు ఓటేయాలి' అని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కేసీఆర్ 'పోరుబాట బస్సుయాత్ర' రెండోరోజు ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొనసాగింది. భువనగిరిలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన రోడ్‌షోలో కేసీఆర్ పాల్గొన్నారు. అనంతరం పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా నిర్వహించిన కూడలి సమావేశంలో ప్రసంగించారు. డాలర్‌తో రూపాయి విలువ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.83కి చేరిందని.. ఇదంతా భాజపా, మోదీ పాలన ఫలితమేనని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓటేస్తే భాజపాకు ఓటేసినట్లేనని, భారాస లౌకిక పార్టీ అన్నారు. తన బిడ్డను అరెస్టు చేసినా భయపడటం లేదని, మోదీతో పోరాడతామని తెలిపారు. మళ్లీ భారాస సర్కారే వస్తుందని, మైనార్టీలకు గతంలో ఇచ్చిన అన్ని - మిగతా 2వ పేజీలో



# కాళేశ్వరంపై సత్వర విచారణ

**అన్నీ పరిశీలించి ఎవర్ని పిలవాలో నిర్ణయిస్తాం**

**ముఖాలు చూసి కాదు.. సాక్ష్యాల ఆధారంగానే విచారిస్తాం**

**జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్**

**హైదరాబాద్:** ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టుపై వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ తెలిపారు. 100 రోజుల్లోపు విచారణ పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, దీనికి అనుగుణంగా కమిషన్ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో జస్టిస్ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, ఏప్రిల్ 26, 2024

## నేడు గన్‌పార్కుకు నేనొస్తున్నా..
# దమ్ముంటే నువ్వూ రా

(మొదటి పేజీ తరువాయి)

అమరుల స్తూపం వద్దకు వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. ఆయనతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా అక్కడికి వెళ్లనున్నారు.

**మెడలు వంచుతాం..:** 'అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కొడుకులు గాల్లో ఉన్నారు. హామీలు అమలు కావాలన్నా.. వారిని కిందకు దింపి మెడలు వంచాలన్నా రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు కనీసం 12 సీట్లు ఇవ్వాలి'అని హరీశ్‌రావు అన్నారు. పేగులు మెడలో వేసుకొని తిరుగుతా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, అసలు పేగులు వేసుకొని తిరిగేది రాక్షసులు కదా అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అనాల్సిన మాటలేనా అని ప్రశ్నించారు.

**జిల్లాలను తొలగించే కుట్ర చేస్తున్నారు..:** పదేళ్లుగా కేసీఆర్ ఏం చేశారని సీఎం అనడం విడ్డూరంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాలు చేయడంతోనే రేవంత్‌రెడ్డి మెదక్ వచ్చి కలెక్టరేట్‌లో వారి అభ్యర్థి నామినేషన్ దాఖలుకు వచ్చారని, లేకుంటే సంగారెడ్డి పోయే వాడన్నారు. జిల్లాలు ఎక్కువయ్యాయని, కొన్నింటిని తొలగించే కుట్ర చేస్తున్నారని, అలాచేస్తే మెదక్ ప్రజలు ఊరుకుంటారా? అని అన్నారు. కనీసం చరిత్ర తెలుసుకోకుండా రేవంత్ మాట్లాడుతున్నాడని, ఇందిరాగాంధీ మెదక్ నుంచి ఎంపీగా గెలిచి ప్రధానమంత్రి అయ్యాకే సంగారెడ్డికి బీహెచ్ఈఎల్ లాంటి పరిశ్రమలు వచ్చాయనడం ఆయన విజ్ఞతకు నిదర్శనమన్నారు. 1952లోనే సంగారెడ్డికి బీహెచ్ఈఎల్ పరిశ్రమ వచ్చిందని, ఇందిరాగాంధీ 1980లో ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్‌లో వణుకు పుట్టిందన్నారు. ం

# కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే

### విద్యుత్ రంగంపై ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నం
### మేము యూనిట్‌ను కేవలం రూ.3.90కు కొంటున్నాం
### బీఆర్ఎస్ హయాంలో రూ.20కి కూడా కొన్నారు
### దీనిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం: డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్:** విద్యుత్ రంగంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని, ఎన్నికల ముందు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ రంగం కోలుకోలేని నష్టాల్లోకి వెళ్లిందని దుయ్యబట్టారు. 2014 జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ సమయానికి డిస్కంల నష్టాలు రూ.12,186 కోట్లు కాగా బీఆర్ఎస్ పదేళ్ల పాలన పూర్తయ్యేసరికి ఆ నష్టాల భారం రూ.62 ,461 కోట్లకు చేరిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్య లపై ఆ శాఖ మంత్రిగా తాను చర్చకు సిద్ధమని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ రంగాన్ని సంస్కరిస్తూ కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తు న్నామని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీర్ఘకాలిక అవసరాల కోసమే ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు చేశామనే కేసీఆర్ మాటల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. తాము రూ.13 పెట్టి విద్యుత్ కొనుగోలు చేసినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, యూనిట్‌ను కేవలం రూ.3.90కు కొంటున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బీఆర్ఎస్ హయంలో రూ.20లకు కూడా విద్యుత్ కొన్నట్టు రికార్డుల్లో నమోదైందని తెలిపారు. ఎన్టీపీసీ నుంచి తాము ఒక యూనిట్‌ను రూ. 5.60లకు కొనుగోలు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కేసీఆర్ హయంలో థర్మల్ విద్యుత్ కొత్త కేంద్రం భద్రాద్రి నుంచి 1080 మెగావాట్లు మాత్రమే వచ్చిందని, ఛత్తీస్‌గఢ్ నుంచి తీసుకున్న 1000 మెగావాట్లను కలిపితే 2080 మెగావాట్లని వివరించారు. 2022లోనే ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఆగిపోయిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాతే అత్యధిక విద్యుత్ సరఫరా చేశామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**హైదరాబాద్‌ను పవర్ ఐల్యాండ్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే**

2012లో గ్రిడ్ కుప్పకూలిన తరువాత హైదరాబాద్‌ను పవర్ ఐల్యాండ్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని భట్టి స్పష్టం చేశారు. "దేశంలోని 20 కంటే ఎక్కువ ప్రధాన నగరాల్లో ఇలాంటి పవర్ ఐలాండ్ కార్యక్రమాలు అమల్లో ఉన్నాయి. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 24 గంటల కరెంటు ఇచ్చాం'అని వివరించారు.

**ఫిబ్రవరి నాటికి యాదాద్రి ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి**

యాదాద్రి విద్యుత్ ప్లాంట్ నుంచి 2025 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు పర్యావరణ అనుమతులు రావడానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 4000 మెగావాట్ల ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని గురువారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లేవనెత్తిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి కేవలం రెండు నెలల వ్యవధిలోనే యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తీసుకువచ్చామని భట్టి తెలిపారు.

# కాళేశ్వరంపై సత్వర విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఘోష్ గురువారం విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఆనకట్టలపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, సాంకేతికంగా అన్ని అంశాలు పరిశీలిస్తామన్నారు. మేడిగడ్డ ఆనకట్ట లోపాలు, ఇతర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు. ఎవరైనా అఫిడవిట్ దాఖలు చేసి తమ అభిప్రాయాలు చెప్పవచ్చని, సాక్ష్యాలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత.. ఆనకట్టల పనులతో సంబంధం ఉన్న వారికి సమన్లు జారీ చేసి విచారణకు పిలుస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు పిలుస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా.. అన్ని అంశాలు, సాక్ష్యాలు వచ్చాక విచారణకు ఎవరిని పిలవాలో నిర్ణయిస్తామన్నారు.తాను ముఖాలను చూసి విచారణ చేయబోనని, వాస్తవాలు, సాక్ష్యాల ప్రాతిపదికన3 న్యాయ నియమాల పరిధిలో విచారణ కొనసాగుతుందని తెలిపారు. నిర్మాణ సంస్థలతో పాటు అవసరమైతే రాజకీయ పార్టీల నేతలను కూడా పిలుస్తామన్నారు. మేడిగడ్డ ఆనకట్టపై అధ్యయనం చేసిన ఎన్‌డీఎస్ఏ కమిటీ నుంచి నివేదిక త్వరగా తెప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఇంజినీర్లు, ఎన్‌డీఎస్ఏ కమిటీతో సమావేశమవుతామని, అవసరమైతే ఐఐటీ తదితర సాంకేతిక నిపుణుల సాయం తీసుకుంటామని పేర్కొన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఇచ్చిన నివేదికను చివర్లో అధ్యయనం చేస్తామన్నారు. తదుపరి పర్యటనలో మేడిగడ్డ వెళ్లి ఆనకట్టను పరిశీలిస్తామని తెలిపారు.

**న్యాయ విచారణ ప్రారంభం:** కాళేశ్వరంపై గురువారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ న్యాయ విచారణ ప్రారంభమైంది. బీఆర్కే భవన్‌లో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఈఎన్సీలు అనిల్‌కుమార్, నాగేందర్‌రావులతో జస్టిస్ పీసీ ఘోష్ సమావేశమయ్యారు. మేడిగడ్డ సహా అన్ని ఆనకట్టల సమాచారాన్ని అధికారులు ఆయనకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నీటిపారుదల రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం, మూడు ఆనకట్టలపై విజిలెన్స్ విచారణకు సంబంధించిన సమాచారం, జాతీయ డ్యాం భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) పలు దఫాలుగా నిర్వహించిన విచారణకు సంబంధించిన వివరాలు, కాగ్ నివేదికలను అధికారులు అందజేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలకు సంబంధించిన నివేదికలను సమర్పించారు.

**నోడల్ బృందం ఏర్పాటు:** కమిషన్ కోరే సమాచారాన్ని అందించేందుకు, ఇతరత్రా సహాయకులుగా ఉండేందుకు తొమ్మిది మందితో కూడిన నోడల్ బృందాన్ని నియమిస్తూ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు ఇచ్చారు. దీనికి నీటి పారుదలశాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్ నేతృత్వం వహిస్తారు. బృందంలో ఈఎన్సీలు అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్, సదత్‌షేక్ ఉన్నారు.

# నినాదాలు తప్ప.. నిధులివ్వని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పథకాలనూ అందిస్తామన్నారు.

**భువనగిరిలో భాజపా, కాంగ్రెస్ మిలాఖత్**

'యాదాద్రిలో అద్భుతంగా దేవాలయం నిర్మించుకున్నాం. యాదగిరిగుట్టను ఏనాడూ ఓట్ల కోసం వాడుకోలేదు. భాజపాకు భారాస బీటీం అని కొంత మంది విమర్శిస్తున్నారు. భువనగిరి మున్సిపాలిటీలో భాజపా, కాంగ్రెస్ మిలాఖత్ అయి.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తికి ఛైర్మన్, భాజపాకు వైస్ ఛైర్మన్ ఇచ్చారు. ఇప్పుడు ఎవరు ఎవరికి బీ టీం? భాజపా హయాంలో ఒక్క నవోదయ పాఠశాల, వైద్య కళాశాల రాలేదు. ఎన్నోసార్లు లేఖలు రాసినా, దిల్లీ వెళ్లి మొరపెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం సాయం చేయలేదు. ప్రస్తుతం భాజపా నుంచి పోటీ చేస్తున్న వ్యక్తి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు నవోదయ పాఠశాల తీసుకురాలేదు. అప్పుడు పని చేయనప్పుడు ఇప్పుడెలా చేస్తారు? ఆయనకు ఎందుకు ఓటేయాలి?

**అక్షింతలు, ప్రసాదాలు, పులిహోరలపైనే దృష్టి**

రాష్ట్రంలో గత ఎన్నికల్లో నలుగురు భాజపా ఎంపీలను గెలిపిస్తే ఒకరు కేంద్ర మంత్రి అయ్యారు. ఆయన రాష్ట్రానికి ఒక్క రూపా యి తీసుకురాలేదు. ఒక్క పనీ చేయలేదు. మళ్లీ వాళ్లను ఎందుకు గెలిపించాలి? అక్షింతలు, ప్రసాదాలు, పులిహోరల పంపిణీపైనే వారి దృష్టి. మా వయసు మీద పడుతోంది. రేపటి తెలంగాణ మీది. యువత, మహిళలు, రైతులు ఆలోచించి బుద్ధితో భారాసకు ఓటెయ్యాలి. ఎవరు గెలిస్తే లాభమో ఆలోచిం చాలి. సమైక్య పాలనలో తెలంగాణలో వలసలు, వ్యాపారాలు దెబ్బతింటే పదేళ్ల భారాస పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం జరిగింది.

**స్కూటీలు లేవు లూటీలే**

ఎన్నికల్లో అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారు. వారికి స్కూటీలు రాలేదు కానీ.. రాష్ట్రంలో లూటీ జరుగుతోంది. రైతులు మళ్లీ రాత్రిపూట పొలానికి వెళ్లి నీళు పెట్టుకునే దుస్థితి వచ్చింది. గతంలో బంద్ అయిన రైతు ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయి. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల వివరాలు 48 గంటల్లో ఇవ్వాలని ముఖ్యమంత్రి సవాల్ చేస్తే.. 4 గంటల్లో 225 మంది వివరాలు సెల్‌ఫోన్ నంబర్లతో సహా ఇచ్చాం. కానీ ముఖ్యమంత్రి సహా ఎవరూ బాధిత కుటుంబాలను పరామర్శించలేదు. ఈ ప్రభుత్వానికి రైతులపై ప్రేమలేదు. గురుకులాల్లో కల్తీ, విషాహారం పెడుతున్నారు. ఇప్పటికే భువనగిరిలో ఒక విద్యార్థి మరణించాడు. మెగా డీఎస్సీని దగా చేశారు. వరికి రూ.500 బోనస్ బోగస్ అయింది. ప్రైవేటు కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి అందలేదు. జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు' అని కేసీఆర్ విమర్శించారు.

**ఉమ్మడి నల్గొండలోనే రెండో రోజు**

బస్సుయాత్రలో తొలిరోజు బుధవారం మిర్యాలగూడ, సూర్యాపేటల్లో రోడ్‌షో నిర్వహించిన కేసీఆర్.. రాత్రి సూర్యాపేటలోనే బస చేశారు. రెండోరోజు గురువారం అక్కడి నుంచి సాయంత్రం 4 గంటలకు బయల్దేరి సూర్యాపేట జిల్లా అర్వపల్లి, తిరుమలగిరి మీదుగా జనగామ జిల్లా దేవరుప్పలకు చేరుకున్నారు. దారి పొడవునా భారాస కార్యకర్తలు, ప్రజలు, కేసీఆర్‌కు పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన జనగామ బైపాస్ మీదుగా ఆలేరు నుంచి భువనగిరికి చేరుకున్నారు. స్థానిక గాంధీ పార్కు నుంచి వినాయక చౌరస్తా వరకు ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి క్యామ మల్లేశ్‌లతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పయనమయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్, భిక్షమయ్యగౌడ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అంటే.. బ్రిటిష్ జనతా పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థిగా పోటీ చేస్తూ.. మీ కుటుంబ చరిత్రను కలుషితం చేసుకోవద్దు.

**రంజిత్‌రెడ్డిని గెలిపిస్తే మూసీ ప్రక్షాళన**

మూసీనది ప్రక్షాళనకు రూ.లక్ష కోట్లు అవసరం. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు, నిధులు రావాలంటే చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపించాలి. మూసీతో పాటు జంట జలాశయాలను అభి వృద్ధి చేస్తాం. వికారాబాద్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో కలపాలి. అందుకు ప్రత్యామ్నా యంగా ప్రభుత్వ భూములు ఇస్తామన్నా ససేమిరా అన్నారు. ఎంపీ హోదాలో కంటోన్మెంట్ ప్రాంతంలోని సమస్యల్లో సాధ్యమైనన్ని పరిష్కరించాను. కరోనా సమయంలో మిలిటరీ ఆసుపత్రి మూతపడితే.. రూ.5 కోట్ల నిధులిచ్చి తెరిపించాను. ప్రజలకు వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేశాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థులు గడ్డం రంజిత్‌రెడ్డి (చేవెళ్ల), సునీతా మహేందర్‌రెడ్డి(మల్కాజిగిరి), కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, నాయకులు అనితా హరినాథ్‌రెడ్డి, చిగురింత పారిజాతారెడ్డి, కస్తూరి నరేందర్, నిజాముద్దీన్, పామేన భీంభరత్ తదితరులు పాల్గొన్నారు. అత్తాపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిక్కులు పాగా చుట్టి.. కృపాణం బహూకరించారు.



# కరెంటు, నీళ్లు రాకపోవడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు..

### సిరిసిల్ల ఉరిసిల్లగా మారింది..
### కేసీఆర్ మళ్లీ రావాలంటే భారాస
### అభ్యర్థులను గెలిపించండి: రోడ్‌షోలో కేటీఆర్



**సిరిసిల్ల, కోనరావుపేట:** కరెంటు, తాగునీరు, సాగునీరు ఇవ్వకపోవడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏదైనా విలువైన వస్తువు దగ్గర ఉన్నప్పుడు మనకు అర్థం కాదని, ఇప్పుడు కేసీఆర్ అధికారంలో లేకపోతే రాష్ట్రానికి జరిగిన నష్టమేంటో తెలుస్తోందన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలంటే.. 10-12 ఎంపీ సీట్లలో భారాస అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. అలా చేస్తే.. ఏడాదిలోగా రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసించే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేటలో గురువా రం కరీంనగర్ భారాస ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ ప్రసంగించారు. అంతకుముందు సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళ్లపల్లి మండలా ల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకసభ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల ఉరిసిల్లగా ఉండేదని, ఇప్పుడు మరోసారి అదే పరిస్థితి వచ్చిందన్నారు. దిల్లీలో ప్రధాని మోదీ పెద్ద మోసగాడు.. ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిన్న మోసగాడని కేటీఆర్ విమర్శించారు. పార్లమెంటులో వినోద్ కుమార్ వంటి వ్యక్తి ఉంటే మన సమస్యలపై గళమెత్తుతా రని, లేకుంటే మనకు మళ్లీ మోసం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కరీంనగర్ ఎంపీగా బండి సం జయ్ అయిదేళ్లలో వేములవాడ, కోనరావుపేట ప్రాంతా లకు ఒక్క రూపాయి పని చేయలేదని కేటీఆర్ ఆరోపిం చారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి అయిదేళ్ల లో ఏం అభివృద్ధి పనులు చేశారో చర్చించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణ, భారాస వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దిల్లీకి ఏటీఎం చేసిన హస్తం పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఆయన సిద్దిపేటలో తక్కువసేపే గడిపారు.

**మోసానికి పర్యాయపదం కాంగ్రెస్: రఘునందన్‌రావు**

భాజపా అభ్యర్థి ఎం.రఘునందన్‌రావు మాట్లాడుతూ మోసానికి పర్యాయపదమే కాంగ్రెస్ అని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పింఛనుదారులకు రూ.4 వేలు, మహిళలకు నెలకు రూ.2,500 సాయం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలను ఆ పార్టీ వంచించిందని అన్నారు. బీసీలకు అది అన్యాయం చేసిందని జిల్లా నుంచి బీసీ ఎమ్మెల్యేకు క్యాబినెట్‌లో స్థానం కల్పించలేదన్నారు. దుబ్బాక, ఇతర ప్రాంతాల్లో భాజపా చేపట్టిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలుగులో రాసిన పుస్తకం పోస్టు చేశానని చెప్పారు. నాలుగు పార్టీలు మారిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ హయాంలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు ప్రాజెక్టులు నిర్మించారన్నారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయానని తనను విమర్శించే నాయకులు.. కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోయిన విష యాన్ని గుర్తించాలన్నారు. రిజర్వేషన్లను తొలగిస్తా రంటూ భాజపాపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమకే దక్కిందన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌కు రైలు తెచ్చిన ఘనత కూడా తమదేనని అన్నారు. భాజపాను ఓడించేందుకు సీఎం, మాజీ మంత్రి రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. భారాస లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కేసీఆర్ కాళ్లు మొక్కి 2021లో ఎమ్మెల్సీ అయ్యారని, అప్పటి నుంచి జిల్లా ప్రజల కోసం ఒక్క రూపాయి వెచ్చించలేదని, ఎంపీగా గెలిచిన తరువాత రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తానని చెబుతున్నారని విమర్శించారు. ఈ సభలో భాజపా రాష్ట్రనేత ఈటల రాజేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జి.మోహన్‌రెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు.

**'సహారా ఇండియా' బాధితుల నిరసన**

ఏళ్ల కిందట సహారా ఇండియా సంస్థలో పెట్టుబడులు పెట్టిన పలువురు తమ సొమ్ము ఇప్పించాలంటూ అమిత్‌షా ప్రసంగిస్తున్న సమయంలో సభా ప్రాంగణంలో ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో నిల్చుని సుమారు రెండు నిమిషాలు నిరసన వ్యక్తం చేయగా.. అది గమనించి ముందు వరుసల్లో ఉండే పార్టీ శ్రేణులు జై మోదీ అంటూ నినదించారు.

## కాంగ్రెస్‌లో చేరిన గుండు సుధారాణి

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు, మాజీలు ఇలా అందరూ కారుకు గుడ్‌బై చెబుతున్నారు. తాజాగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాగా గత కొంతకాలంగా గుండు సుధారణిల బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల కేటీఆర్ వరంగల్ పర్యటనకు ఆమె డుమ్మా కొట్టారు. టీఆర్‌కు స్వాగతం పలుకుతూ సమావేశాల దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో మేయర్ సుధారాణి ఫోటో ఎక్కడ కనిపించలేదు. దీంతో ఆమె పార్టీని వీడుతారనే ప్రచారం సాగింది. అనుకున్నట్లే నేడు కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా గుండు సుధారాణి 2002 నుంచి 2004 వరకు టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఉన్నారు. అనంతరం టీడీపీ నుంచి 2010లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2016లో బీఆర్ఎస్‌లో చేరారు.

# అవి కుటుంబ పార్టీలు

### అర్వింద్‌ను గెలిపించాలని కోరుతున్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామీ
### కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ ధ్వజం
### ధర్మపురి అర్వింద్ నామినేషన్ కార్యక్రమానికి హాజరు




**సుభాష్‌నగర్:** కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి కుటుంబ పార్టీలని, వాటిని నమ్ముకుంటే దేశం అభివృద్ధి చెందదని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ అన్నారు. గురువారం నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పుష్కర్ సింగ్ హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో పుష్కర్ సింగ్ ధామీ మాట్లాడారు. దేశం చుట్టూ ఉన్న శత్రుదేశాలు మన వైపు కన్నెత్తి చూడకుండా ప్రధాని మోదీ భారత సైన్యాన్ని బలపర్చారని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం వరకు హిందువులు జైశ్రీరాం అనాలంటే భయపడేవారని, బీజేపీ పాలనలో అయోధ్యలో రామమందిర నిర్మా ణం చేపట్టిన తర్వాత ప్రతిఒక్కరూ రాముడిని స్మరించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందూరు ఇంద్రపురి కావాలంటే కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, నిజామాబాద్‌లో ధర్మపురి అర్వింద్ గెలవాలని ఆకాంక్షించారు. సభలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్, ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## డాక్టర్.జి.రంజిత్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



శేరిలింగంపల్లి : ఏప్రిల్ 25(వాయిస్ టుడే) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ ప్రేమ నగర్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సభకు హాజరై వచ్చే నెల మే పదమూడవ వ తేదీన ప్రతిఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి లో భాగమవ్వడానికి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చేవెళ్ల ప్రాంతపు సమస్యల పై పూర్తి అవగాహనా ఉన్న వ్యక్తిగా వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా మీకు తోడుగా ఉంటానని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మద్దతు పలకాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్‌కి రంజిత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం,పూర్వం కలిసి పనిచేసిన అనుభవంతో రంజిత్ రెడ్డి ఎంపీగా గెలుస్తే శేరిలింగంపల్లిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మంచి ఆస్కారం కలుగుతుందని శేరిలింగంపల్లి నుండి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో భారీ మెజారిటీ అందించే దిశగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

చేవెళ్ల పార్లమెంట్ లో నెలకొన్న ఎన్నో సమస్యలకు తనదైన రీతిలో పరిష్కారం చూపించిన నాయకుడు మన రంజిత్ అన్న అని చేవెళ్ల పరిధిలో ఉన్న నియోజవర్గాల నాయకులకు,ప్రజలకు ప్రతి నిమిషం అందుబాటులో ఉంటూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఎన్నో సమస్యలను పార్లమెంట్ లో లేవనెత్తి వాటికీ పరిష్కారం చూపెట్టడంలో సఫలీకృతమయ్యారు రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ప్రచారంలో పాల్గొనాలని మనవి చేశారు.

మతతత్వ కుట్రపూరిత ఆలోచనలను బీజేపీ పార్టీ అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ ప్రజలకు బీజేపీ పార్టీ మత రాజకీయాలను వివరిస్తూ కేంద్ర కాంగ్రెస్ మానిస్ఫెస్టో లో వివరించిన ఐదు న్యాయవాగ్దానాలను ప్రజలకు చేరవేసేలా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు,మహిళా సోదరీమణులు,యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## మార్నింగ్ వాకర్స్‌తో కలిసిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతపూర్ లోని పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్ తో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.వాటి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అనంతరం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.కారు గుర్తుకు ఓటు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వెంకటాచారి, సెక్రటరీ సోమిరెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్,నరేందర్,నవీన్,యాదమ్మ, లక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉద్యమకారులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేహ్రూనగర్లో బద్ది పోచమ్మ అలయం ప్రత్యేక పూజలో చేసిన పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతపూర్ డివిజన్,నేహ్రూనగర్,బద్ది పోచమ్మ అలయం ప్రత్యేక పూజలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు ఉన్నారు. రామాంతపూర్ డివిజన్ ,నెహ్రూనగర్ ,ఇంద్రానగర్ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు,వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని చెప్పారు.కారు గుర్తుకు ఓటు ఓటు వేసి గెలిపించాలని స్థానికులను కొరారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు,బాబు యాదవ్,పాలకూరి శ్రీకాంత్ గౌడ్ ,మధుసూదన్ రెడ్డి ,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్ ,చాంద్ పాషా,బొసాని పవన్,తుట్ నరసింహ,డాన్ శ్రీను ,శంకర్ అన్న ,శ్రీకాంత్ గౌడ్ ,ఫయాజ్ ,సాలార్ , సంధ్య ,జానకి,స్వప్నా , రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల ,భాగ్య ,సబితా , ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి

### ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.గురువారం చిల్కానగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.

## మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించండి

### మల్కాజ్గిరి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఎల్బీనగర్ నుంచి కూకట్ పల్లి వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని రాగిడి లక్ష్మారెడ్డి మెట్రోలో ప్రయాణికులను కోరారు. పాల్గొన్నారు.అనంతరం కూకట్ పల్లి చేరుకోగానే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్,ఎమ్మెల్సీ శంబుపూర్ రాజుగారు,కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వాగతం పలకడం జరిగింది.అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్ల పాలనలో గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసింద్రని, హైదరాబాదుకు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి హైదరాబాద్ డెవలప్ చేసింద్రు మల్కాజిగిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి కారుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఆయన మెట్రో లో ప్రయాణిస్తున్న ఓటర్లను కోరారు.



## మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి

### – ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం ఉప్పల్ డివిజన్ న్యూ విజయపూరి కాలనీ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బజార్ జగన్నాథ్ గౌడ్ ఈగ అంజన్న,తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల,దేవి రెడ్డి, వర్కల మధన్ గౌడ్,ఈగ రాజేష్ ముదిరాజ్,పన్ల బాలయ్య,అలుగుల అనీల్ కుమార్, అల్వల భాస్కర్,మధు,వెంకటేష్ సేటు,మైనారిటీ నాయకులు అన్వార్ పాషా,ప్రశాంత్ రెడ్డి, చిన్నా, బీరప్ప మమతా తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...

### నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా. సత్యం శ్రీరంగం

### అసోసియేషన్ అధ్యక్ష భాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తా....

### నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ



కూకట్ పల్లి : ఏప్రిల్ 25(వాయిస్ టుడే) నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం హొటల్ ఎస్విఎం గ్రాండ్, ఆల్విన్ క్రాస్ రోడ్స్, మియాపూర్‌లో జరిగింది. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సలహాదారు డా. సత్యం శ్రీరంగం వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కొత్త ఎక్సిక్యూటివ్ కమిటీని మరియు కొత్తగా చేరిన సభ్యులను పరిచయం చేసారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీనారాయణ, నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్‌గా డా. సత్యం శ్రీరంగం లను నియమించినందుకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలహాదారు డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మి నారాయణ, చైర్మన్ ప్రేమ కుమార్, వైస్ చైర్మన్ వడ్డేపల్లి రంగారావు, సలహాదారులు చెన్నారెడ్డి, నర్రా నాగేశ్వర రావు, ట్రెజరర్ సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మన్నే రవి, వెలుపోలు శ్రీనివాస రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, ధీరజ్ కుమార్ మరియు పెద్దఎత్తున బిల్డర్స్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజాంపేట్ కార్పొరేషన్ గణనీయమైన అభివృద్ధి సాధించింది

### – డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 25) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 29 %ం% 27వ డివిజన్ లో శ్రీ రామ్ కుంట పార్క్ బండారి లేఔట్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బొర్రా దేవి చందు ముదిరాజ్, జ్యోతి నర్సింహా రెడ్డి, పైడి మాధవి, సుజాత, రఘువేంద్ర రావు, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కాంత్, నర్సింహా రెడ్డి, బొర్రా చందు, చంద్రగిరి సతీష్,ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, స్వామి, దశరథ్, అజయ్ చౌదరి, అనిల్,దూసకంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, ఆవుల ఎల్లయ్య, స్టాలిన్ రెడ్డి, నర్సింహా రాజు ,మధుసూదన్ , ప్రవీణ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి, సంధ్య రాణి, మహిళా నాయకులు కల్పనా, రోజా, రాణి, సరస్వతి, మంజుల, యువకులు ప్రవీణ్, ఉమా శంకర్, సన్నీ, మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరిలో మన గులాబీ జెండా ఎగరాలి

### – కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 25) : మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని గురువారం 129 సురారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, అధ్యక్షులు పుప్పాల భాస్కర్లు మాట్లాడుతూ తెలంగాణ వాణిని పార్లమెంట్లో వినిపించినప్పుడే రాష్ట్రానికి వచ్చే ప్రతి ఒక్క రూపాయి సక్రమంగా చేరి మన ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయ వచ్చన్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు మధు మోహన్, మహిళా అధ్యక్షురాలు హేమలత, అరుణ, లక్ష్మి నారాయణ, రవి తేజ, శంకరయ్య, సజీద్, ప్రశాంత్, లావణ్య, ధనలక్ష్మి, సుభద్ర, భాగ్య, జయశ్రీ, లిబ్య తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 25) : గాజులరామారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రినీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... 2019 లో రేవంత్ రెడ్డి గెలుపు కోసం బీఆర్ ఎస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు సృష్టించినా, కాంగ్రెస్ కార్యకర్తలు తన భుజాన వేసుకొని గెలిపించారని అన్నారు. ఆదేవిదంగా ఈ ఎన్నికల్లో కూడ సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడాలన్నారు. రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ అడ్డు పడిందని అన్నారు. మన ఎంపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ పై, ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగిందని, ముఖ్యమంత్రి కి మల్కాజ్ గిరి పార్లమెంట్ లోని ప్రతి ప్రాంతం, బస్తీ లపై అవగాహన ఉందని అన్నారు. బస్తీ స్థాయిలో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ జెండాను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దన్నోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు లాయక్, మాజీ వార్డు మెంబెర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు జహంగీర్, చాంద్ పాషా, రషీద్, బలరాం, మధు, పద్మ, పూలమ్మ, నర్సింగరావు, రాజిరెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, కల్పనా రెడ్డి, రాధిక, తోసిఫ్, అహ్మద్, అజయ్, శ్యామల, శ్రీలత, గఫ్ఫార్, శివానందం, సంతోష్ గుప్తా, సంతోష్ యాదవ్, శ్రీను, గోపాల్, సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఎంటోమొలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

కూకట్‌పల్లి, ఏప్రిల్ 25(వాయిస్ టుడే) ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం రోజు కూకట్ పల్లి జోనల్ కార్యాలయం ఆవరణలో మూసాపేట సర్కిల్ ఎంటోమొలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేయడం జరిగింది, ఈ ర్యాలీలో మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ రమేష్ మరియు కూకట్పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణయ్య ఎస్ డబ్ల్యూఎం ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ ర్యాలీ కూకట్పల్లి జోనల్ కార్యాలయం నుండి బయలుదేరి వివిధ కాలనీలలో దోమల నివారణ వాటి నుంచి వచ్చే వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ నగేష్ తిప్పర్తి, ఈఎఫ్ఏలు మహేందర్ రెడ్డి ఉదయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 26 ఏప్రిల్ 2024

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ స్వంత గూటికి చేరిన రమేష్



శేరిలింగంపల్లి : ఏప్రిల్ 25(వాయిస్ టుడే) కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన రమేష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరగా తిరిగి స్వంత గూటికి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి ఎమ్మెల్యేఆరెక పూడి గాంధీ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు బూటకపు హామీలు ,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారు అని , పక్క పార్టీల వారిని పార్టీ లో చేర్చుకుంటు పైశాచిక ఆనందం పొందుతున్నారు అని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మభ్య పెట్టి ప్రలోబాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితోలో కాంగ్రెస్ పార్టీ దిగజారింది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

నిఖార్సయిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు పార్టీ ని వదిలి వెళ్లరు అని, బీఆర్ఎస్ పార్టీ సముద్రంలాంటిది అని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఎంపీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు, పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని , ఈ రోజు యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని గాంధీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.




## కేరీర్ పాయింట్ న్యూ చైతన్య కళాశాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం

సికింద్రాబాద్, ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తార్నాకలోని కేరీర్ పాయింట్ న్యూ చైతన్య కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి జయకేతనం ఎగురవేశారు. రాష్ట్ర స్థాయిలో పలువురు విద్యార్థులు ర్యాంక్ లు సాధించినట్లు విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ ఉదయ్ భాస్కర్ రావు, డాక్టర్ ప్రదీప్ తోట, శ్రీదేవి లు తెలిపారు. ఈ మేరకు గురువారం తార్నాక లోని కళాశాల ఆవరణలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్ ఎంపీసీ సెకండ్ ఇయర్ లో పంతగి సౌమ్య వెయ్యి మార్కులకు గాను 990 సాధించి న్యూ చైతన్య విద్యా సంస్థల నుంచి రాష్ట్ర స్థాయిలో టాపర్ గా నిలిచారు. ఎంపీసి ఫస్ట్ ఇయర్ లో కొందరు విద్యార్థులు 470 మార్కులకుగాను 468, 467, బైపీసిలో 440 మార్కులకు గాను 437, ఎంఈసీలో 500 మార్కులకు గాను 488 మార్కులు ఇదే కళాశాల నుంచి విద్యార్థులు సాధించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం జ్ఞాపికను బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




సికింద్రాబాద్, ఏప్రిల్ 25(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలోని సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ప్రతీ ఏటా వైశాఖ మాసంలో ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం మాట్లాడుతూ బాటసారులకు శుద్ధమైన త్రాగునీరు అందిచే సంకల్పంతోనే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ ఏటా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని గుర్తు చేశారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంతో మంది డీహైడ్రేషన్ బారినపడే అవకాశం ఉంటుందని చెప్పారు. దానిని అధిగమించేందుకు తమ వంతు సహాయంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌కి డాక్టర్ పట్టికూటి రామారావుగౌడ్



సికింద్రాబాద్, ఏప్రిల్ 25(వాయిస్ టుడే (ప్రతిని): జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ పట్టికూటి రామారావుగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మతతత్వ బీజేపీ విధానాల వలన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దానిని రక్షించాల్సిన బాధ్యత బడుగు, బలహీనవర్గాలు, ప్రజాస్వామ్యవాదులు, కుల సంఘాలు అందరిపై ఉందని అన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడి, రాహుల్ గాంధీ నాయకత్వంలో మతతత్వ శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రామారావుగౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తన చేరికకు సహకరించిన టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి మాదు సత్యంగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజీనామా చేయాలి

**టికెట్ల సమస్యను పరిష్కరించడంలో విఫలం**

**ఏ ఐ వై ఎఫ్-డీ వై ఎఫ్**

**ఐ-పీవైఎల్ యువజన సంఘాల డిమాండ్**




సికింద్రాబాద్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): ఐపీఎల్ టికెట్ల జారీలో పారదర్శకత లేకుండా వ్యవహరించిన హెచ్ సీఏ బోర్డ్, సన్ రైజర్స్ ఫ్రాంచైజీ యాజమాన్యాల తీరు సిగ్గు చేటని, వెంటనే హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజీనామా చేయాలనీ ఏ ఐ వై ఎఫ్-డీ వై ఎఫ్ ఐ-పీవైఎల్ యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఛలో ఉప్పల్ కార్యక్రమం చేపట్టి స్టేడియం కు బయలుదేరిన యువజన సంఘ నేతలు హిమాయత్ నగర్ లోని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్ రోడ్డుపై నల్ల జెండాలను చేతపట్టి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర....డీ వై ఎఫ్ ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు హస్మి.... పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్. ప్రదీప్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గురువారం రోజు సన్ రైజర్స్ హైదరాబాద్-రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను గత శుక్రవారం విక్రయానికి పెట్టారని, టికెట్లను పేటిఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించారని. దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్ సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై అనేక విధాలుగా యువజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేసినా, హెచ్ సీఏ బోర్డ్ ఇప్పటివరకు ఎటువంటి సమాధానం చెప్పలేదని, కాసులకు కక్కుర్తి పడి క్రీడాభిమానులకు వినోదాన్ని దూరం చేస్తున్న చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే మ్యాచ్ లు జరుగుతున్న సమయంలో నాణ్యత లేని ఆహార పదార్థాలను, కూల్ డ్రింక్స్ ను అధిక ధరలకు హెచ్ సీఏ సిబ్బంది అమ్ముతున్నారని, అధిక ధరలకు తిను బండారాలను అమ్మడం దుర్మార్గమని, వేసవి కాలం సందర్భంగా స్టేడియంలో ప్రేక్షకులకు నీటిని సైతం అందించకుండా దుర్మార్గంగా హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు వ్యవహరిస్తున్నారని ఈ చర్యలను ఏ ఐ వై ఎఫ్ గా తీవ్రంగా ఖండిస్తున్నట్ల వారు ధ్వజమెత్తారు. స్టేడియంలో అధిక ధరలను నియంత్రించేందుకు రాష్ట్ర వినియోగదారుల ఫోరమ్ ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టేడియంలో వసతుల కల్పన లో కూడా నిర్వాహకులు విఫలం అయ్యారని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతలు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, మజీద్, కళ్యాణ్...పీవైఎల్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి రవి కుమార్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

**బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్**

సికింద్రాబాద్, ఏప్రిల్ 25(వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించి, బీఆర్ఎస్ ను గెలిపించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేశ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్కు మెజారిటీ స్థానాలు కట్టబెట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి, పరీక్షలు నిర్వహించగా, వాటిలో ఉద్యోగాలు సాధించిన వారికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నియామక ఉత్తర్వులు మాత్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. అంతకు మించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. వరుస నోటిఫికేషన్లు ఇస్తామని నిరుద్యోగులను నిండా ముంచిన ఘనత రేవంత్రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రపన్నుతున్న బీజేపీలను ఓడించాలని సూచించారు. తెలంగాణకు రావాల్సిన హక్కులు, నిధులు సాధించాలంటే అది కేసీఆర్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.

## భర్తతో గొడవ పడి పిల్లలతో సహా తల్లి అదృశ్యం



సికింద్రాబాద్, ఏప్రిల్ 25(వాయిస్ టుడే ప్రతినిధి): భర్తతో గొడవపడి పిల్లలతో సహా ఒక గృహిణి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామ్నగర్ గుండు ప్రాంతంలో అడిక్మేట్ బాలాజీ నగర్ లో నివాసముండే నర్సింహ వృత్తిరీత్యా న్యాయవాది. అతడు రాజలక్ష్మి (32)ని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి లక్ష్మీ నక్షత్ర (6), సూర్య సిద్ధార్థ్ (5) ఇద్దరు సంతానం. ఈ నెల 13వ తేదీన భార్యాభర్తలు ఇద్దరూ గొడవపడ్డారు. ఆ తరువాత రాజలక్ష్మి తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. తెలిసిన వాళ్ల దగ్గరకు వెళ్లి ఉంటుందని భావించిన నర్సింహ తెల్లవారి తిరిగివస్తుందని అనుకున్నారు. తెల్లవారి ఫోన్ చేయగా, రాజలక్ష్మి ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో షాక్కు గురై సన్నిహితుల వద్ద వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. 16వ తేదీన నర్సింహ తండ్రి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని రాజలక్ష్మికి చేరవేసేందుకు ఎంతగానో ప్రయత్నించారు. ఫలితంలేకపోవడంతో, స్వగ్రామమైన నల్గొండలో తండ్రి అంత్యక్రియలు పూర్తి చేశారు. తదనంతర కార్యక్రమాల నేపథ్యంలో స్వగ్రామం నుంచి రాలేని పరిస్థితుల దృష్ట్యా ఫిర్యాదును వాట్సప్, మెయిల్ ద్వారా పంపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా ఓయూలో 133 కే.జిల భారీ కేక్ కటింగ్



సికింద్రాబాద్, ఏప్రిల్ 25(వాయిస్ టుడే ప్రతినిధి): మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మాల విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 133 కిలోల భారీ కేక్ కట్ చేసి గురువారం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చినేని వెంకట్, అద్దంకి ఓఫిర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి, ప్రజలకు హక్కులు లభించేందుకు కారణమైన రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కరకు దేశ ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టి ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. తనకు గురువుగా అంబేద్కర్ భావించే మహాత్మా జ్యోతిరావు పూలే మార్గాని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గడ్డం అశోక్, వెంకట్రములు, కిరణ్, ప్రశాంత్, తరార్, ఎల్చాల దత్తాత్రేయ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వంశా తిలక్



కంటోన్మెంట్, ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థి వంశా తిలక్ పికెట్ లోనే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మందకృష్ణ మాదిగ తో పాటుగా బిజెపి నాయకులు కలిసి కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలోని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగాబిజెపి అభ్యర్థి వంశతీలక్. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు మన కంటోన్మెంట్ నియోజకవర్గం లోని ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సమస్యలను పరిష్కరించుకోవాలంటే పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల బిజెపి అభ్యర్థులకు ఓటు వేస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చని వారు తెలిపారు రానున్న ఎన్నికల్లో కంటోన్మెంట్ ప్రజలు బిజెపికి ఓటు వేసి నన్ను ఆశీర్వదించగలరని కోరారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ భారతదేశమంతా నరేంద్ర మోడీ రావాలని మళ్లీ దేశ ప్రధాన కావాలని కోరుకుంటున్నారని తెలియజేశారు మాదిగలను గుర్తించి మాదిగ బిడ్డకు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని కల్పించినందుకు చాలా సంతోషమన్నారు అందుకే పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి వంశ తిలక్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# ఓయూ పలు విభాగాల్లో ఆకర్షించిన ఓపెన్ డే నిర్వహణ కార్యక్రమాలు



సికింద్రాబాద్, ఏప్రిల్ 25(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు 'ఉస్మానియా తక్ష్- 2024'లో భాగంగా వర్సిటీలోని అన్ని కళాశాలలు, విభాగాలలో ఓపెన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విభాగాలలో ప్రత్యేకంగా కొన్ని అంశాలలో పోటీలు నిర్వహించారు. మరికొన్ని విభాగాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలు చూపర్లను విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ఆయా విభాగాలన్నింటినీ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను మరింత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ వేడుకలకు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. వర్సిటీ గత వైభవాన్ని ప్రస్తుత తరం విద్యార్థులకు చాటిచెప్పేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వర్సిటీ ప్రారంభించిన రోజును పురస్కరించుకుని వ్యవస్థాపక దినోత్సవాన్ని గత 104 ఏళ్లలో ఎప్పుడూ నిర్వహించలేదని (శతాబ్ది ఉత్సవాలు మినహా) గుర్తు చేశారు. రెండేళ్ల క్రితం నుంచి ప్రతీ ఏడాది వర్సిటీని ప్రారంభించిన ఏప్రిల్ 26వ తేదీన ఘనంగా ఓయూ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం ఉర్దూ బోధనా భాషగా కొన్ని కోర్సులతో ప్రారంభించిన వర్సిటీ అంచలంచెలుగా ఎదుగుతూ వివిధ భాషలు, సభాగాలతో అలరారుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీ ప్రారంభించేనాడు ఉన్న పరిస్థితులు, నిజాం ఫర్మానా, కాలక్రమంలో ఇక్కడ జరిగిన ఉద్యమాలు, ఓయూ నుంచి ఎదిగిన రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణుల గురించి తెలియజెప్పేందుకే వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన కోర్సులతో నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. విద్యావాతావరణాన్ని తిరిగి నెలకొల్పేందుకు పాటు పడుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోందన్నారు.

# కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

## బీఆర్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

## సమావేశంలో పాల్గొన్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు



వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 25 మేడిపల్లి : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. గురువారం రోజు ప్రెస్ మీట్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. రామునిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం..రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని, బీజేపీ తో కుమ్మక్కైన కాంగ్రెస్ పార్టీని తన్ని తరిమేద్దామని మంద సంజీవరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నగర పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అధ్యక్షతన బి.ఆర్.ఎస్. డివిజన్ ల,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి,కార్పోరేటర్లు,కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు.కానీ 420 హామిలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనిక్కి రైతులకిచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు కాలేదు.రుణమాఫీకి దిక్కులేదు.రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారు.బీజేపీ తో కుమ్మక్కై కావాలనే మల్కాజిగిరి లో కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని నిలబెట్టారు.అందుకే ప్రజలు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ పై నమ్మకం పోయిందని గ్రామాలు, పట్టణల్లో ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం, విశ్వాసంతో కారు గుర్తుకే ఓటు వేయాలని ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు.పార్టీని వీడిన ముఖ్య నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకపోవడం, ప్రజల్లో వ్యతిరేకతతో తిరిగి పార్టీ మారాలానే ఆలోచనలో ఉన్నారన్నారు. పదవులు అనుభవించి పార్టీలు మారినా ఉద్యమ పార్టీకి ప్రజలు అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,కార్పోరేటర్ చీరాల నర్సింహ్మా,ఫీర్జాదిగూడ కార్పోరేటర్ కౌడె పోచయ్య,కోఆప్షన్ సభ్యుడు రంగా బ్రహ్మన్న గౌడ్, నాయకులు కొత్త రవిగౌడ్,కాటపల్లి రాంచంద్రారెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్,బోమ్మక్ విశ్వనాథ్,రాసాల మహేష్ యాదవ్,తాల్క శత్రజ్ఞ,యువజన నాయకుడు మోతె రాజు పాల్గొన్నారు.



## జింఖానా గ్రౌండ్‌లో బాంబే సర్కస్ ప్రారంభం

కంటోన్మెంట్, ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో బాంబే సర్కస్ గొప్పగా ప్రారంభించారు ఈ సందర్భంగా బాంబే సర్కస్ నిర్వాహకులు మాట్లాడుతూ. 30 సంవత్సరాల తర్వాత సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ కు తిరిగి వచ్చి గ్రేట్ బాంబే సర్కస్ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సర్కస్ ను తిలకించవలసిందిగా వారు కోరారు గ్రేటర్ బాంబే సర్కస్ భారతదేశంలో మొట్టమొదటిసారిగా సముద్రాల సింహాలను, గొరిల్లాలను, మరియు వివిధ రకాల అన్య దేశ జంతువులను ప్రదర్శించి ఒక ప్రత్యేక విశిష్టత కలిగి ఉంటుందని వారు తెలిపారు ఈ సర్కస్ లో 26 ఏనుగులు 50 గుర్రాలు 16 పులులు మరి ఎన్నోఅడవి జంతువులతో కూడిన అద్భుతమైన ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు సర్కస్ తిలకించవలసిన సమయాలను వారు వెల్లడించారు మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు మరియు 4 గంటల నుండి 7 గంటల వరకు తిలకించవచ్చని వారు తెలిపారు భద్రతకు ప్రాధాన్యతలను ఇస్తూ అన్ని విధాల కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని వారు తెలియజేశారు.

## బి.జె.పి.యం. పి. అభ్యర్థి ఆరూరి రమేష్ భారీ మెజారిటీతో గెలవడం తథ్యం

### బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్



వరంగల్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ) వరంగల్ తూర్పు లో ఈ రోజు 26వ డివిజన్ లోని గిర్మాజీపేట బొడ్రాయి నుండి 26 వ డివిజన్ బి.జె.పి.ప్రధాన కార్యదర్శి ఆడెపు ప్రసాద్ ఆధ్వర్యంలో 102వ,135 వ బూత్ లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు, 26వ డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి కూచన క్రాంతి కుమార్ పాల్గొని గిర్మాజీ పేట్ బొడ్రాయి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతల ఆశీర్వాదం తీసుకొని ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది.అనంతరం బిజెపి ఓబీసీ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు, 26 వ డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి కూచన క్రాంతి కుమార్ మాట్లాడుతూ బిజెపి పై ప్రజలకు ఉన్న నమ్మకం స్పందన చూస్తుంటే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని తెలిపారు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నీతివంతమైన, స్వచ్ఛమైన పాలన పార్టీ సంక్షేమ పథకాలే బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ని భారీ మెజారిటీతో గెలిపించడం తథ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఇంటి ఇంటికి కరపత్రాలని పంచుతూ మన దేశ ప్రధాని మోడీ విజయవంతమైన పాలన గురించి వివరించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో 102 వ బూత్ అధ్యక్షులు చింతం మహేందర్ , డివిజన్ నాయకులు వంగరి కేశవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్తినేని లక్ష్మణ్,చిలుపూరి రమేష్, భోగ నాగరాజు,డాక్టర్. హరిశంకర్, వంగరి వంశీ, కొండపర్తి నాగరాజు కొర్రుపోజు రాము వంగరి గిరిధర్ తదితరులు బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే) వరంగల్ తూర్పు వరంగల్ మేయర్ గుండు సుధారాణి భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కాంగ్రెస్ గూటికి జగ్గారెడ్డి సమక్షంలో చేరింది ఆమె అనుచరులతో పాటు కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రజలందరూ కాంగ్రెస్ వైపే చూస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద నమ్మకం ఉండి ఈ పార్టీలో చేరానని తెలిపారు గుండు సుధారాణి చేరికతో భారత రాష్ట్ర సమితి ఉనికి కోల్పోయినట్లు అవుతుందని విశ్లేషకులు ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగ్గారెడ్డి గుండు సుధారాణి తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి చేరికను వరంగల్ కార్పొరేటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం.

## అరూరి నామినేషన్ కు తరలిన బీజేపీ శ్రేణులు



తొర్రూరు, ఏప్రిల్ 25 వాయిస్ టుడే: బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి గురువారం తొర్రూరు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు.బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఖాయం అని, ఈరోజు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జనసందోహం నిదర్శనం అని తెలిపారు.ధేశం మొత్తం బీజేపీ హవా -మోడీ హవా కొనసాగుతోంది అని ఈసారి ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో 400సీట్లు సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ రెండు లక్షల మెజారిటీ తో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల ఇంచార్జ్ రంగు రాములు,బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు పైండ్ల రాజేష్,గట్ల భరత్, రాయపురం రాజకుమార్,కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్, శ్రీనాథ్ , నడిగడ్డ సందీప్, నర్కుటి ఛలపతి రాజ్, రాజశేఖర్, జగదీష్,విజయ్ కుమార్, కుమ్మరికుంట్ల శివ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## గుండు సుధారాణి కాంగ్రెస్‌లో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నాం

### మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం

### విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్

వరంగల్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని పలువురు కార్పొరేటర్లు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ మేరకు వరంగల్ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ నివాసంలో కార్పొరేటర్లు కాంగ్రెస్ శ్రేణులు గురువారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ తోపాటు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు లకు తెలియకుండా వాళ్లకు చెప్పకుండా మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడం తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సుధారాణి పార్టీ లోకి వస్తే పార్టీ కలుషితం అవుతుందని, ఆమె ధోరణి అహంకారపూరితంగా మారిందని ఆమె అధికారం కోసమే కాంగ్రెస్ లోకి వస్తుందని,బి ఆర్ ఎస్ పార్టీ మేయర్ గుండు సుధారాణిని వెలివేసిందని ఆమెను పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా దూరం పెట్టిందని ప్రస్తుతం ఏకాకిగా ఉన్న గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. అంతేకాకుండా మేయర్ సుధారాణి అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని నరేంద్ర కుమార్ ఆరోపించారు . అదేవిధంగా అలాంటి మేయర్ పై తాము అవిశ్వాస తీర్మానం పెట్టనున్నట్లు అయన వెల్లడించారు. తమకు అనుకూలంగా 36 మంది కార్పొరేటర్లు మద్దతుగా ఉన్నారని నరేంద్ర కుమార్ వెల్లడించారు. దొడ్డి దారిన కాంగ్రెస్ పార్టీలో చేరిన గుండు సుధారాణికి తాము పూర్తిగా వ్యతిరేకమని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఒకవేళ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకున్న తాము దానికి కట్టుబడి ఉంటామని వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పోశాల పద్మ భైరబోయిన ఉమ కావటి కవిత, ఓని స్వర్ణలత, ముష్క మల్ల అరుణ, సురేష్ జోషి,వస్కుల బాబు, చింతాకుల అనిల్, బల్నే సురేష్,ఎండి పుర్కాన్ రామ తేజస్విని,మాజీ కార్పొరేటర్లు కేడాల పద్మ జనార్ధన్, ఎండి యాకూబ్, భాష, బాసాని శ్రీనివాస్, బత్తిని వసుంధర, తత్తరి లక్ష్మణ్,మేడిది రజిత, కాంగ్రెస్ నాయకులు గోరంటాల రాజు కంకల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మే 8లోగా ప్రతి ఓటరుకు పోలింగ్ చిటిలను అందజేయాలి

### ఏ ఆర్ ఓ /బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే..

### పోలింగ్ కేంద్రాలలో పరిశీలన.



వరంగల్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిది) వచ్చే మే 8 వ తేదీ లోగా ప్రతి ఓటరు కు పోలింగ్ చిటిలను అందచేయాలని ఏ ఆర్ ఓ /బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. గురువారం వరంగల్( తూర్పు) నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల స్థితి గతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉర్సు గుట్ట జంక్షన్ ప్రాంతంలోని జె ఎస్ ఎం పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏ ఆర్ ఓ ఇట్టి కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు ఎలక్ట్రికల్ సదుపాయం చేయాలన్నారు. శంభుని పేట లోగల వరంగల్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో పర్యటించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న పరిస్థితులను పరిశీలించి కనీస వసతులు కల్పించాలని , బి ఎల్ ఓ లతో మాట్లాడుతూ ఓటర్లకు నిర్దేశిత గడువులోగా ఓటరు స్లిప్ లు అందజేయాలని వారికి సూచించారు.

పెరుకవాడ రైల్వే గేట్ వద్ద గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను పరిశీలించి ఇందులో గల 4 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసే గదుల తలుపులు విరిగి ఉన్నందున వాటికి మరమత్తులు చేయించాలని, పాఠశాల మధ్య భాగం లో నీడ కోసం టెంట్ లు ఏర్పాటు చేయాలని,మరుగుదొడ్లు ను పరిశీలించి నీటి సౌకర్యం ఉండేలా ఏర్పాటు చేయాలని ఏ ఆర్ ఓ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వరరావు డీఈలు రవికుమార్ సారంగం కృష్ణమూర్తి ఏఈ సరిత బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన దళిత జర్నలిస్తుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 25 : మహబూబ్ నగర్: తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ నుదళిత జర్నలిస్తుల ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాషాపోగు జాన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. అనంతరం సంఘం ఆదేశాల మేరకు దళిత జర్నలిస్తుల ఫోరమ్ అధ్యక్షులుగా మంత్రిని ఉండాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించి అధ్యక్షులుగా ఉండేందుకు అంగీకారం తెలిపారు. అనంతరం దళిత జర్నలిస్తుల ఫోరమ్ కమిటిని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు సహాకారం అందిస్తానని హామీ ఇచ్చారు.దళిత జర్నలిస్టుల హక్కులకోసం, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్ ప్రకాశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్ ,మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కొంగళ్ళ కృష్ణయ్య, జర్నలిస్టులు మహేష్ రాథోడ్, రాజు, మేఘరాజు నాయక్, మధు, మిల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ బిఎస్ పి అభ్యర్థి పంజ కల్పన నామినేషన్ దాఖలు



తొర్రూర్ ఏప్రిల్ 25 వాయిస్ టూడే: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రాని కి చెందిన పంజ కల్పన వరంగల్ పార్లమెంట్ స్థానాని కి బిఎస్ పి అభ్యర్థి గా గురువారం నామినేషన్ వేయటాని కి ముందు గా హన్మకొండ లోని స్థానిక అంబేద్కర్ విగ్రహాని కి బిఎస్ పి ముఖ్య నాయకుల తో కలిసి పూల మాల లు వేసి అనంతరం బిఎస్ పి పార్టీ నాయకులు బి-ఫాము ను పి కల్పన కు అంద జేయడం జరిగింది.తదనంతరం కల్పన బిఎస్ పి పార్టీ కి సంబంధించిన బిఫామ్ పత్రాల తో కలెక్టర్ కార్యాలయాని కి వెళ్లి కలెక్టర్ ప్రవీణ్యా కు తన నామినేషన్ పత్రాలను అంద జేయడం జరిగింది.ఈ సందర్భం గా వరంగల్ పార్లమెంట్ బిఎస్ పి అభ్యర్థి కల్పన,బిఎస్ పి ముఖ్య, నాయకులు, మాట్లాడుతూ., బహుజను ల పేదల సంక్షేమం కేవలం బిఎస్ పి పార్టీ తోనే సాధ్య మవుతుందని తెలుపుతూ త్వర లో జరిగే పార్లమెంట్ ఎన్నికల లో బిఎస్ పి పార్టీ అభ్యర్థి ఐన తన ను గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ ఓటర్లను కోరుతూ వరంగల్ అభివృద్ధి కి ఎస్ సి,ఎస్ టి,బిసి,మైనార్టీ ల సంక్షేమం గురించి పాటు పడుతానని తెలియ చేశారు.కార్యక్రమం లో బిఎస్ పి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్,శనగారపు.రాజు,వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండాల మదన్ కుమార్,వరంగల్ తూర్పు అధ్యక్షుడు జన్ను అనిల్,కుమార్,స్టేషన్,ఘణపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బిఎస్ పి పార్టీ ముఖ్య నాయకులు వనం మహేందర్,శ్రీకాంత్,లోకేష్, తదితరులు పాల్గొన్నారు.







# ఓరుగల్లు కాషాయ మయం

**ఓరుగల్లులో బిజెపి జన జాతర.**

**రోడ్డు షో లో భారీగా పాల్గొన్న పార్లమెంట్ ప్రజానీకం.**

**-ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ దామి, ఎంపీ లక్ష్మణ్, ఈటల రాజేందర్.**

**వెయ్యి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగిన రోడ్డు షో**

**-అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అరూరి**

వరంగల్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): వరంగల్ బిజెపి యం పి అభ్యర్థి ఆరూరి రమేష్ నామినేషన్ కార్యక్రమనికీ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి ముఖ్య అతిథిగా పాల్గొన్నరు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ దేశంలోనే దైవ భూమి ఐయినటువంటి ఉత్తరాఖండ్ నుండి వరంగల్ పార్లీమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఆరూరి రమేష్ కి మద్దతు తెలియజేయడానికి ఇక్కడికి రావడం జరిగిందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీకి మరియు ఆరూరి రమేష్ కి మద్దతు తెలియజేస్తు వీరిని ఆశీర్వదించడానికి ఇంతటి 45 డిగ్రీల ఎండలో ఇక్కడికి విచ్చేసిన మీ అందరికి నా హృదయపూర్వక స్వాగతం మరియు అభినందనలు అన్నారు.

ఇక్కడ రెండు కిలోమీటర్ వరకు మండుటెండలో నిల్చున్న మీ అందరిని చూస్తుంటే ఆరూరి రమేష్ ఘన విజయంతో పార్లమెంట్ సభ్యులుగా గెలవడం ఖాయమని స్పష్టం అవుతుంది. మనందరికీ తెలుసు ప్రధామంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచంలో భారతదేశం గౌరవాన్ని పేరు ప్రఖ్యాతలు, ప్రతిష్టను పెంచారని అన్నారు .

మోదీజీ ని ఆశీర్వదించండని తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారాని అన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతీయ జనత పార్టీ 400 సీట్లలో విజయం సాధిస్తుందని మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని అయన అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి. ఆరూరి రమేష్ ని అఖండ మెజారిటీతో గెలిపించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి వరంగల్ ఎంపీ స్థానంని బహుమతిగా అందించండని అన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ నామినేషన్ పర్వం లో పెద్ద ఎత్తున దీవించడానికి వచ్చిన బిజెపి, MRPS నాయకులకు శిరస్సు వంచి నమస్కారములు తెలియ జేస్తున్నానని అన్నారు.

నేను భూములు లాక్కున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి నిరూపించాలి. లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి చేసిన వాణ్ణి ఆరోపణలన్నీ అబద్ధలేనని భూకబ్జాలపై నీ దగ్గర ఆధారాలుంటే తీసుకొని రా రేవంత్ రెడ్డి. నువ్వు నిరూపిస్తే నా ఆస్తి మొత్తం ప్రజలకు దానం చేస్తానని అజ్ఞానం, పరిపక్వతలేని భాషతో సీఎం రేవంత్ రెడ్డి మడికొండ సభలో మాట్లాడాడని అన్నారు. కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వడం తెలంగాణ ప్రజల దురదృష్టమని మోడీని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. అబద్ధాలు, మోసాల పునాదులపై నువ్వు సీఎం అయ్యావు రేవంత్ రెడ్డి అది గుర్తుపెట్టుకోమ్మని వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తా అని చెయ్యని చేతగాని దద్దమ్మవు నీవు. ఇంకో సారి మోడీని విమర్శిస్తే నాలుక చీరుస్తానన్నారు. ప్రపంచ మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ. నువ్వు కనీసం నీ పార్టీ నేతలు కూడా మెచ్చని వ్యక్తివని వరంగల్ నగరానికి స్మార్ట్ సిటీ ఉదయ పథకం అమృత పథకం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదని కాజీపేట రైల్వే జంక్షన్ లో వేగన్ పరిశ్రమను ఇప్పటికే ఏర్పాటు చేశారని అన్నారు.

గిరిజన యూనివర్సిటీ సమ్మక్క సారక్కగా నామకరణం చేసి మరీ ప్రారంభించారాని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ, మైనారిటీలను బుజ్జగించే పార్టీలో ఉన్న నీవు హిందూ దేవుళ్లను కించపరిచే ఎంఐఎంతో అంట కాగుతూ బిజెపి ని విమర్శిస్తావని అన్నారు. మతం పేరుతో మైనార్టీల ఓట్లు అడిగే సంస్కృతి నీ కాంగ్రెస్ పార్టీదే అది గుర్తుపెట్టుకో రేవంత్ రెడ్డి అని నిన్న నువ్వు హైదరాబాద్ నుండి వరంగల్ కి వచ్చిన జాతీయ రహదారి నిర్మించింది నరేంద్ర మోడీ నే నని రేవంత్ రెడ్డి చెప్పే అబద్ధాలు విని మరోసారి మోసపోవడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు.

10 సంవత్సరాల మోడీ పాలనలో దేశం అగ్రగామిగా ఉందని 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని తను గెలిచిన తరువాత మామునూరు ఎయిర్ పోర్ట్ ను పునరుద్దరణకు కృషి చేస్తానని అన్నారు. గ్రేటర్ వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తానని కడియం శ్రీహరి టిడిపి కి, బిఆర్ ఎస్ కి వెన్ను పోటు పొడిచిండు.. అలాగే కాంగ్రెస్ కి కూడా పోడుస్తాడని అన్నారు.

అందుకే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలరా నిండు మనస్సుతో నన్ను ఆశీర్వదించడని వరంగల్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసి దేశంలో మొదటి స్థానంలో ఉంచుతానని అన్నారు.

ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అరూరి రమేష్ అదృష్టవంతుడని.. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు అంత కలిసి అరూరి రమేష్ బిజెపి లోకి వస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కల్లబోల్లి మాటలు చెప్పి గద్దె ఎక్కిందని ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా మోడీ కి ఓటు వేస్తామని అంటున్నారని అన్నారు. ఈ సారి రాష్ట్రంలో బిజెపినే అత్యధిక సీట్లు వస్తాయని కాంగ్రెస్ పార్టీ చార్జ్ షీట్ రిలిజ్ చేసింది... అస్సలు రిలీజ్ చెయ్యాల్సింది రేవంత్ రెడ్డి చార్జ్ షీట్.అని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో బాంబుల మోతలు లేవు, మోడీ పాలనలో సస్యశ్యామలంగా ఉందని రాముడి పుట్టిన అయోధ్య లో రామాలయం నిర్మించింది మోడీ నని దేశంలో 4 కోట్ల ఇండ్లను కట్టి పేదలకు పంపిణీ చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వం మని బిజెపి పాలనలో 2జి స్కాంలు, కోల్డ్ స్కాంలు, లేవు. మళ్లీ కాంగ్రెస్ వస్తే అన్ని స్కాంలు ఉంటాయని కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు మోడీ హవా నడుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఈటెల రాజేందర్, మాజీఎంపీ గరికపాటి మోహనరావు,మార్తినేని ధర్మ రావు, గుజ్జుల ప్రేమేందర్, రావు పద్మ, గంటా రవి, నిషిధర్ రెడ్డి,ప్రదీప్ రావు, కీర్తి రెడ్డి, మురళీదర్ గౌడ్, MRPS నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం

### ఎంపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 25) మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు ఖరారు చేసిన మహబుబ్ నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ,లక్ష్మారెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి , రాజేందర్ రెడ్డి , చిట్టెం రామ్మోహన్ రెడ్డి,అంజయ్య యాదవ్ ,మాజీ కార్పొరేషన్ చెర్మన్లు. హాజరయ్యా అనంతరం ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాత్ర నా రెడ్డి ఎంత ప్రాముఖ్యతమైన కాబట్టి గతంలో కాంగ్రెస్ పార్టీ గానీ బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఏనాడు ఆలోచించింది కాదు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే కేవలం కేసీఆర్ తోనే సాధ్య కాబట్టి యావత్ తెలంగాణ ప్రజలు ఆలోచి సాగునూరు వ్యవసాయం, కరెంటు, రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి రైతు వంటి అనేక స్కీములు , ప్రజలకు అందించారు . ఇన్ని విధాలుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం కెసిఆర్ ఎంతో ప్రాముఖ్యత వహించారు రాబోయే పార్లమెంటు ఎలక్షన్స్ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా నేను మన్నెం శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కెసిఆర్ ప్రకటించారు కాబట్టి బుధవారం 12గంటల లోపు నామినేషన్ దాఖలు ఖరారు చేసిన కాబట్టి ఈ ఈ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మీ అమూల్యమైన ఓటును మా కారు గుర్తుకు ఓటే అత్యధిక మెజార్టీతో రెండోసారి ఈ ఎంపీగా గెలిపిస్తారని వీడియో సమావేశంలో తెలిపారు ఈ కార్యక్రమానికి వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిల్లుల పెండింగ్ తో ఇబ్బందులు

### అకౌంట్ అప్డేట్ అంటూ అవస్థలు



రాయికల్:ఎప్రిల్25(వాయిస్ టుడే) రాయికల్ మండలంలోని పలు గ్రామలలో ప్రజల సౌకర్యార్థం పలు పనుల ప్రతిపాదనలకు సరైన నిధులు రాకపోవడంతో సొంత ఖర్చుల తోనే అట్టి పనులు చేసిన మాజీ తాజా సర్పంచ్ లు మరియు గుత్తేదారులు బిల్లుల కోసం నిరీక్షిస్తున్నారు గత కొన్ని నెలలుగా అకౌంట్ అప్డేట్ అవుతుంది అని చెప్తున్నారు తప్ప అధికారులు బిల్లులు మాత్రం మంజూరు చేయడం లేదంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉన్నత అధికారులు స్పందించి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అప్పులు తెచ్చి మరి పనులు చేశామని వడ్డీల భారం మోయలేక పోతున్నామని బిల్లుల సకాలంలో చెల్లించకపోవడం వలన మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని మాజీ ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉన్నత అధికారులు ఇకనైనా స్పందించి న్యాయం చేయ్యాలంటు డిమాండ్ చేస్తున్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకూడదు

**నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు**

**ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు ది న్యాయం చేకూర్చాలి**

**నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్25) గురువారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పోలింగ్ రోజున సమయాన్ని తెలియజేస్తూ ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు.దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు.సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన హెూంగార్డు ఆఫీసర్‌ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్25) ఇల్లందు యూనిట్ నందు పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డ్ రమణమూర్తి ని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సంతోషకరంగా గడపాలని తెలిపారు.ప్రతి రోజు వ్యాయమం అలవాటు చేసుకుని తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే) పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని వీలైనంతవరకు ప్రతి ఒక్కరూ సైకిల్ పై ప్రయాణం చేయాలని ఆర్కెపి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన ఆర్కెపి ఓపెన్ కాస్ట్ నందు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రామరాజు ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, ఓసిపి కార్మికులు పాల్గొనడం జరిగింది.

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్25) సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు మరియు బాలికలకు) మరియు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 26 వ తారీఖు నుండి 20.05.2024 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడునని ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలు (బాలురు మరియు బాలికలు) 26.04.2024 శుక్రవారం ఉదయం 10.30 గంటల లోపు కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కు వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటన లో భాగముగా తెలియజేయడం జరిగింది.



ఈ క్రింద తెలిపిన సమయాలలో 26.04.2024 నుండి 20.05.2024 వరకు ఆయా వేదికలలో జరుగునని తెలియజేయడమయినది.

1. ఫుట్ బాల్ , సాధన గ్రౌండ్స్ రామవరం, ఉదయం 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
2. వాలీ బాల్, సిఈఆర్ క్లబ్, రుద్రంపూర్ 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
3. అథ్లెటిక్స్, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, గౌతమ్ పూర్ 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
4. కిక్ బాక్సింగ్, రెస్క్యూ గ్రౌండ్స్ 3ఇంక్లైన్, 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
5. హాకీ, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, గౌతమ్ పూర్ 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు

పైన తెలిపిన ఆటలలో ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, పైన తెలిపిన తేదీలు సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కొరడమైనది.



## గ్రామీణ వైద్య సేవకులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.. ఎమ్మెల్యే ని సత్కరించిన ఆర్ఎంపీలు

మక్తల్ ఏప్రిల్ 25 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రతి గ్రామంలో గ్రామీణ వైద్య సేవకులు ప్రథమ చికిత్స అందించడంలో తమ వంతు పాత్ర పోషిస్తుంటారని, గ్రామీణ వైద్య సేవకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం అధ్యక్షులు రుమాళ్ల సిద్ధామేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామీణ వైద్య సేవకులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామీణ వైద్య సేవకుల సంఘానికి శాశ్వత భవనం కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం అందించారు. దీంతోపాటు గ్రామీణ వైద్య సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ వైద్య సేవకులకు శాశ్వత భవనంతో పాటు... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు గవినోళ్ళ గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, ఆనంద్ గౌడ్,కావలి తాయప్ప, గ్రామీణ వైద్య సేవకుల సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి, తాలూకా కార్యదర్శి కాజా హుస్సేన్, తాలూకా కోశాధికారి ఆనంద్, మండలాధ్యక్షులు చక్రధర్, ఉపాధ్యక్షులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి శంకర్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి కే ఆనంద్, ప్రచార కార్యదర్శి లక్ష్మీపతి, గ్రామీణ వైద్య సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుండి సమ్మర్ చెస్ క్యాంప్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 25 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి డివిజన్ కేంద్రంలో సమ్మర్ చెస్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కుమార్ బ్రదర్స్ చెస్ అకాడమీ నిర్వాహకుడు ఐ.సమ్మయ్య తెలిపారు. మే 1వ తేదీ నుంచి 31 వరకు 9:30 %ూవీ% గంటల నుంచి 10. 30 గంటల వరకు ప్రొఫెషనల్ చెస్ కోచ్, ఇంటర్నేషనల్ రేటెడ్ ప్లేయర్ తో చెస్ నేర్పబడుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9490141675, 9014302172 నంబర్ లో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వృద్ధుడి ఆత్మహత్య

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే) అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ నగర్ కి చెందిన సయ్యద్ చంద్ (77) సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు గురువారం ఉదయం 3 గంటలు అతని భార్య షరీఫ్ బి వంట గదిలోవెళ్లి చూసేసరికి లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్య సమస్యలు భరించలేక మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు.

## 29న సెయింట్ జాన్స్ 'స్కాలర్షిప్ టెస్ట్'




రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే): విద్యారంగంలో శరవేగంగా వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవుతూ నేటితరం విద్యావిధానానికి అనుకూలంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్న రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్.. పేద విద్యార్థులను ప్రోత్సాహించేందుకు స్కాలర్ షిప్ టెస్టు నిర్వహిస్తోంది. ఈ నెల 29 (సోమవారం)న ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ స్కాలర్ షిప్ టెస్టో ప్రతిభ కనబరచే విద్యార్థులకు వారి వారి మెరిట్ను ఫీజుల్లో భారీ రాయితీని కల్పించనున్నారు. టెస్టో 90 శాతానికి పైగా మార్కులు సాధించే విద్యార్థులకు సదరు విద్యార్థి చేరే తరగతి నుండి 10వ తరగతి వరకు కూడా పూర్తిగా ఉచిత విద్యనందించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పొన్నాల సుమన్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్. నెం. 9989236655లో సంప్రదించాలన్నారు.



## కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 25: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. బోయినపల్లి మండలం కొదురుపాక, విలాసాగర్ లోని ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, రిజిస్టర్లు తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సేకరించాలని, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్ పుష్పలత, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు సత్తా చాటారు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 25 2024 (వాయిస్ టుడే) : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) గురువారం విడుదలచేసిన జేఈఈ మెయిన్స్ సెకెండ్ సెషన్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థులు సత్తా చాటారు.9 మంది విద్యార్థులు ఉత్తమ పర్సెంటెయిల్ పొంది అడ్వాన్స్ కు అర్హత సాధించిననట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.వీరిలో దుర్గం చరణ్ తేజ్ 85.04 పర్సెంటైల్తో జాతీయ స్థాయిలో 11733 క్యాటగిరీ ర్యాంకు సాధించి కళాశాల టాపర్గా నిలువగా ఆడె నవనీట్ 16301 ర్యాంకు తో ద్వితీయ స్థానంలో నిలిచాడు.తరువాతి స్థానాల్లో వరుసగా తీగల అశ్రిత్(83.64),దుర్గం అఖిరనందన్ (75.50),రామటెంకి శివ(73.27),వెల్తూరి అఖిల్(72.87), బత్తుల మధు(69.76),ఎరిగిరాల సాయిచరణ్(65.62), లింగంపల్లి అంజి-(63.39), విద్యార్థులు తరువాతి స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచడమే కాకుండ 9 మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం అభినందనీయమని ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు ఫోన్ ద్వారా విద్యార్థులను, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను అభినందించారు. జెఈఈ మెయిన్స్-2024 మొదటి సెషన్ జనవరి 27 నుండి 31 వరకు,2వ సెషన్ ఏప్రిల్ 4 నుండి 9వరకు జరిగింది.ఈ రెండింటిలో ఉత్తమ ఫలితాన్ని తీసుకొని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కటాఫ్ పర్సెంటైల్ తో అడ్వాన్స్ కు అర్హత ఇచ్చినట్లు తెలిపారు. మే 26న జేఈఈ




అడ్వాన్స్ పరీక్ష నిర్వహిస్తారు. దీనిలో ప్రతిభ చూపిన వారికి దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటిలలో అడ్మిషన్స్ ఇస్తారు. సి ఓ ఈ లో 37మంది ఎంపిసి వియిద్యార్థుల్లో 9మంది ఐఐటి అడ్వాన్స్కు ఎంపిక కాగా ఇప్పటికే 5 మంది అజీమ్ ప్రేమ్ జి బెంగుళూర్ లో అండర్ గ్రాడ్యుయేషన్ , మరో ఫోరెన్సిక్ సైన్స్ లో అడ్మిషన్స్ సాధించడం విశేషం. మిగిలిన విద్యార్థులు ఎఫ్లెట్, సి యూ సెట్, ఐసర్, నైసర్, ఐయంయు వంటి జాతీయస్థాయి ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణ కళాశాలలో తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం 80 శాతం మంది విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు పొందటంతో బెల్లంపల్లి సీఓ ఈ కి రాష్ట్రంలో మంచి గుర్తింపు లభించింది. అంతేకాకుండా తల్లిదండ్రుల్లో ఇక్కడ అడ్మిషన్ తమ పిల్లలకు



వచ్చేలా ప్రత్యేక తర్ఫీదు ఇప్పించడం ఈ కళాశాల ప్రతిష్టను అంచనా వేయవచ్చు.

ఫలితాలు వెల్లడించిన సందర్భంగా గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, అధ్యాపకులతో కలిసి విద్యార్థులకు పుష్పగుచ్చాలతో అభినందించారు. కార్యక్రమంలో సిఓఈ సూపరింటిండెంట్ అవదూత రాజశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు నాగినేని శ్రీరామవర్మ,మిట్టా రమేష్,చందా లక్ష్మీనారాయణ, కట్ల రవీందర్,దుర్గం శ్రీనివాస్ , ముద్దసాని శోభ సిబ్బంది సమేందర్, శివతేజస్వి,ఇడుగురాల మల్లేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మలేరియా దినోత్సవ ర్యాలీ ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు

వాయిస్ టుడే /షాద్ నగర్ /25 ఏప్రిల్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ ముఖ్య కూడలి వరకు వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వచించారు. ఈ ర్యాలీ ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ ర్యాలీ లో మలేరియా నిర్మూలన కు సంబంధించిన మలేరియా స్లొగన్స్ చెబుతూ , ర్యాలీ చౌరస్తాలో మలేరియా నివారణ కార్యక్రమాల గురించి నినాదాలు చేశారు. అనంతరం ఫరూఖ్ నగర్ ఎంపీడీవో ఆఫీసులో షాద్ నగర్ డివిజన్ లోని వైద్యాధికారులకు , హెల్త్ సూపర్వైజర్లకు, ఎం ఎల్ హెచ్ పి వైద్య అధికారులకు, ఏఎన్ఎం, ఆశలకు మలేరియా పైన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా డాక్టర్ రాకేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, రంగారెడ్డి జిల్లా మలేరియా ఆఫీసు సిబ్బంది, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



## పాఠశాలలో మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సదయ్య

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే): “అమ్మ ఆదర్శ పాఠశాల” లో భాగంగా పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య అన్నారు. గురువారం రామకృష్ణాపూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ పునరుద్ధరణ యూరినల్ ల నిర్మాణం, తరగతి గదుల మరమ్మత్తు నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏఓ,ఎస్ ఓ కే చౌదరి, ఎస్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

వాయిస్ టుడే ప్రతినిధి సూర్యాపేట (ఏప్రిల్ 25) ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్కు వద్ద లారీ ద్విచక్ర వాహనం ఢీకొని ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. అదే సమయంలో ఎస్పీ కార్యాలయంకు వెళ్తున్న ఎస్పి గమనించి వెంటనే తన వాహనం దిగి ప్రత్యేక వాహనంలో గాయపడ్డ వ్యక్తిని చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు సకాలంలో తరలించారు. ఎస్పీ వెంట ఎలక్షన్ సెల్ ఎస్సై విష్ణు ఉన్నారు



## బిజెపి ఇంటింటి ప్రచారం

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25 (వాయిస్ టుడే) బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు వేముల సరస్వతి ఆధ్వర్యంలో బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పాకాల శ్రీలత అధ్యక్షతన రామకృష్ణాపూర్ పట్టణంలోని 19 వ వార్డు 70వ బూతులో మహిళల తో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి మరోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు వైద్య ధనలక్ష్మి,గాజంగి రమాదేవి ,తోట పద్మ రాచకొండ శారద, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 26 ఏప్రిల్ 2024


University Grants Commission
(Ministry of Education, Govt. of India)
Bahadur Shah Zaffar Marg,
New Delhi – 110002

No. F. 5-1/2024 (AC/VIP)

February, 2024

16 FEB 2024

To,
Shri Bandi Sanjay Kumar,
Member of Parliament,
Karimnagar

Subject: - Proposal for conferment of Autonomous Status Submitted by Government Degree College for Women, Karimnagar affiliated to Satavahana University, Malkapur Rd, Chinta Kunta, Karimnagar, Telangana.

Respected Sir,
With reference to your email on the subject mentioned above, I am to inform you that Government Degree College for Women, Karimnagar has applied on the UGC portal on 20.01.2024 for conferment of Autonomous Status.

The proposal of the said college will be processed as per UGC (Conferment of Autonomous Status Upon Colleges and Measures for Maintenance of Standards in Autonomous Colleges) Regulations, 2023.

## కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీకి అటానమస్ హెూదా కల్పించిన కేంద్రం

**బండి సంజయ్ లేఖకు స్పందించిన కేంద్రం**

**అటానమస్ హెూదా కల్పిస్తున్నట్లు శాతవాహన వర్శిటీ రిజిస్ట్రార్‌కు లేఖ**

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25( వాయిస్ టుడే): మహిళా కళాశాలకు అటానమస్ హెూదా కల్పించాలంటూ ఫిబ్రవరి 16 న కేంద్రానికి బండి లేఖ రాశారు. అటానమస్ హెూదా కల్పించిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖకు ఎంపీ బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఓటు హక్కుతో బిజెపి అభ్యర్థులను ఓడించండి భారతదేశ న్ని రాజ్యాంగాన్ని రక్షించండి



జమ్మికుంట ఏప్రిల్ 25 (వాయిస్ టుడే): గురువారం రోజు ఇల్లందకుంట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు చెలుపూరి రాము. మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయక నిరుద్యోగ సమస్యను విపరీతంగా పెంచి పోషిస్తున్నారు అని అన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను గంపగుత్తగా అంబానీ, ఆదాని, లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతూ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మరోసారి రైతులను నిరుద్యోగులను, మభ్య పెడుతూ అధికారంలోకి రావాలని చూస్తున్నా. ఇట్లాంటి మాయ మాటలు దొంగ హామీలు ఇస్తూ దేశాన్ని నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం. అదేవిధంగా మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే విధంగా ప్రయత్నాలు జరుగుతాయని దనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. 10 సంవత్సరాల బిజెపి పాలనలో కొంతమంది మాత్రమే ఆదాయాలు పెరిగాయని దేశంలో ఒక శాతం ప్రజల దగ్గర 43 శాతం ఆదాయం ఉంటే 50 శాతం మంది దగ్గర ఉన్నది 2.8 శాతం మాత్రమేనన్నారు. అందుకు కారణం కేంద్ర ప్రభుత్వ అనుసరించే కార్పొరేట్ విధానాలే అని అన్నారు. మతం పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నాలను గమనించి ప్రజలు ఈ కేంద్ర ప్రభుత్వాన్ని గద్ద దించేలా ఓటుతో గుణపాఠం చెప్పాలి అని పిలుపునిచ్చారు.

## అపర భద్రాద్రి ఇల్లందకుంటలో అంగరంగ వైభవంగా రాములోరి రథోత్సవం



జమ్మికుంట ఏప్రిల్ 25 (వాయిస్ టుడే): అపర భద్రాద్రి గా భాసిల్లుతున్న ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చంద్ర రథోత్సవం (పెద్ద రథం) అంగరంగ వైభవంగా కొనసాగింది. బుధవారం రాత్రి 10:00 గంటల ప్రాంతంలో ఉత్సవ మూర్తులైన శ్రీ సీతా, లక్ష్మణ సమేతుడైన రామచంద్ర స్వామి వార్ల ఉత్సవ మూర్తులను గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాల నడుమ పుష్ప విరాజితమైన చంద్రరథం పైకి తీసుకురావడంతో అప్పటికే దేవతామూర్తుల రాక కోసం ఎదురు చూస్తున్న భక్తజనం అంతా ఒక్కసారిగా జై శ్రీరామ్ అంటూ భక్తి పారవశ్యంతో నినదించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్యూ లైన్ ల ద్వారా భక్తులు రథం పై కొలువుదీరిన దేవతామూర్తులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనాదిగా వస్తున్న రథం పై టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవాలనే భక్త జనాల ప్రగాఢ విశ్వాసం ఇక్కడ వెల్లివిరిసింది. బుధవారం రాత్రి నుండి గురువారం సాయంత్రం 6 గంటల వరకు భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు. దర్శనం కోసం కరీంనగర్ జిల్లాతో పాటు వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి తదితర జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రథం పై ఉన్న ఉత్సవ మూర్తులను దర్శించుకున్న అనంతరం గర్భ గుడిలో స్వయంభూగా వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ని దర్శించుకోవడం తో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తజనసందోహంతో చంద్రరతాన్ని తాళ్లతో లాగుతూ ఆలయం చుట్టూ ఊరేగించారు.చంద్ర రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ పర్యవేక్షణలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట, వీణవంక ఎస్సైలు రాజ్ కుమార్, తిరుపతి లు భారీ బందోబస్తు నిర్వహించారు. కాగా పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్, ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రైలర్ ఢీకొని వృద్ధురాలు మృతి

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఏప్రిల్ 25: హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి గ్రామానికి చెందిన పోలు చంద్రమ్మ వయసు 91 సంవత్సరాలు ముదిరాజు కులానికి చెందిన ఆమె బుధవారం సాయంత్రం సుమారు 6 గంటలకు భీమదేవరపల్లి లోని కస్టమర్ సర్వీస్ పాయింట్ నందు పెన్షన్ డబ్బులు తీసుకొని భీమదేవరపల్లి లోని వాటర్ ట్యాంకు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ను %చీశీ యా 03 ఖీజు% 2103 నెంబర్ గల డ్రైవరు సాత్రబోయిన బోయిన రాజేష్ %౦/శీ% రత్నాకర్, వయసు 24 సంవత్సరాలు, ముదిరాజ్ కులానికి చెందిన రాజేష్ ట్రాక్టర్ను , నిర్లక్ష్యంగా, అతివేగంగా ఒక్కసారిగా రివర్స్ తీయడం వలన ట్రాక్టర్ వెనుక ఉన్నటువంటి చంద్రమ్మకి ట్రాక్టర్ ట్రైలర్ ఢీకొనటం వలన మృతురాలు శరీరంపై బలమైన గాయాల అవ్వగా చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఏకశిలా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతి చెందిందని డాక్టర్లు తెలియజేశారు. మృతురాలి కుమారుడు పోలు నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములకనూరు ఎస్సై సాయి బాబు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పట్టం కట్టండి



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలో పద్మశాలి సంఘం నుండి గాంధీ చౌక్ మీదుగా పాత బస్టాండ్ వరకు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ,కరపత్రాలు ప్రజలకు అందజేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన శాసనసభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం.

రైతులను రాజు చేయాలని మిషన్ కాకతీయ,రైతు బందు,భీమా,24 గంటల కరెంటు.పేద ప్రజల పిల్లలకు నాన్యమైన విద్య తో పాటు సర్కారు బడుల్లో సన్న బియ్యం.పండగలకు కుల మతం భేధం లేకుండా ఆడబిడ్డలకు చీర పంపిణీ చేయటం జరిగింది. మహా లక్ష్మి పథకం లో ప్రతి ఆడబిడ్డలకు 2500 ఇస్తం అన్నారు.ఉచిత బస్ పతకం మంచిదే అయినా,రద్దీ కి తగినట్లు అందుబాటు లో లేని బస్ లు.ఆరు గ్యారెంటీ ల పరిస్తితి ఏంటి...ఎప్పుడు ప్రారంభిస్తారని పంటలకు 500 బోనస్ అన్నారు ఏమైంది హెద్దవా చేశారు.

కెసిఆర్ హయాంలో 24 గంటల కరెంటు ఇచ్చామని ఒక్క సెంట్ భూమి కూడా ఎండలేదు.కానీ నేటి రైతుల పరిస్తితికి కారణం కాంగ్రెస్ కరువు వచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి నాణ్యమైన వైద్యం అందించడం,పేదల వద్దకే నాణ్యమైన వైద్యం పల్లె,బస్తీ దవాఖాన ఏర్పాటు చేసామని ఎంపీ అభ్యర్థి ఒక రైతు , మంచి వ్యక్తి.అని జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు అని అన్నారు.జెడ్పీ చైర్మన్ దావా వసంత మాట్లాడుతు కాంగ్రెస్ వచ్చి కరువు తెచ్చింది అని ఇక్కడి వ్యాపారులు అంటున్నారు.రైతులు బాగుంటే వ్యాపారులు వ్యాపారాలు బాగుంటాయి.కారు కు ఓటు వెయ్యటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.మోస పోయి గోస పడవద్దు అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు ముందు రాయికల్ ఎలా ఉండేదో.ఆలోచన చేయాలని రాయికల్ ను మున్సిపల్ గా చేసి అభివృద్ధి చేసిన ఘనత సంజయ్ కవిత లకు దక్కుతుంది అని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా, ఎన్నికల ఇంచార్జి ,జెడ్పీ చైర్ పర్సన్ దావ సురేష్ ఎన్నికల ఇంచార్చి రాష్ట్ర మార్క్ ఫేడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హను మండ్లు ,ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,రాయికల్ పట్టణ కౌన్సిలర్లు నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను కలిసి ఓట్లడగండి

**కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలనూ ఎండగట్టండి**

**బీజేపీ నాయకులకు బండి సంజయ్ దిశానిర్దేశం**

**కరీంనగర్ పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్ మెంట్ కమిటీ సమావేశంలో ప్రచార కార్యక్రమాలపై చర్చ**

**4 నుండి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహించాలనే ప్రణాళిక**



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25( వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్ధుల పట్ల ఆ పార్టీ కార్యకర్తలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నరు. బీఆర్ఎస్ అభ్యర్థి అయితే అసలు కార్యకర్తలను కూడా గుర్తుపట్టరు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో, ఆయన ఎన్నడు పార్టీలో చేరారో కూడా ఆ పార్టీ కార్యకర్తలకు తెలియదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ పార్టీల కార్యకర్తలను కూడా కలవండి. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించండి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గత బీఆర్ఎస్ సర్కార్ తప్పిదాలను ఎండగట్టండి. దేశానికి మోదీ ఆవశ్యకతను వివరించి బీజేపీకి ఓటేయాలని అభ్యర్థించండి. గొడవలకు ఆస్కారం లేకుండా సుహృద్భావ వాతావరణంలో వారిని కలిసి ప్రచారం చేయండి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మండలాధ్యక్షులు, ఇంఛార్జులు ఆపై స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచార సరళి, పార్టీ కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీపై బండి సంజయ్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల గురించి బేరీజు వేస్తూ ప్రజల్లో, ఆయా పార్టీల కార్యకర్తల్లో చర్చ జరిగేలా చూడాలని కోరారు. పార్టీ కార్యకర్తలంతా పోలింగ్ తేదీ నాటికి ప్రతి ఇంటింటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా ఓటింగ్ పై పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ కు హాజరయ్యేలా చేయాలని, ఈసారి 80 నుండి 100 శాతం ఓటింగ్ జరిగేలా క్రుషి చేసే నాయకులను ప్రత్యేకంగా సన్మానిస్తామన్నారు. ఈనెల 28, 29 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేయాలని కోరారు. మండలానికి 3 చొప్పున స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు నిర్వహించాలని కోరారు. వచ్చే నెల 4 నుండి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా భారీ ఎత్తున సభలు నిర్వహిస్తామని వివరించారు.




## ఫలితాలలో "అల్ఫోర్స్" కు ర్యాంకుల పంట

కరీంనగర్ ఏప్రిల్ 25(వాయిస్ టుడే )నేడు ప్రకటించబడిన %××ు జీజుజు (హీూ×చీ%) – 2024 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాను. యమ్. హర్షిత్ 252 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, ఏ. వర్ధన్ రావు 444 వ ర్యాంకు, పి.మనోహర్ 466వ ర్యాంకు, జి. శ్రీహాస్ 503 వ ర్యాంకు, బి. భరధ్వాజ్నాయక్ 781 వ ర్యాంకు, పి. చందన 1213 వ ర్యాంకు, సత్యాఅమూల్యా 1301వ ర్యాంకు, సుభోదౌచౌదరి 1367 వ ర్యాంకు, కె.శ్రీనిధి 1562 వ ర్యాంకు, యమ్.డి.షఫిక్ 1603 వ ర్యాంకు, మిత్ర 1612 వ ర్యాంకు, సి. హెచ్. అనూహ్య 1632 ర్యాంకు, ఏ. శివవరుణ్ 1719 వ ర్యాంకు, యన్. ప్రణయ్ 1721 వ ర్యాంకు, పి. రాహుల్ 1751 వ ర్యాంకు, యమ్. ప్రరిణీత్ రెడ్డి 1912 వ ర్యాంకు, జె. ఉ మామైత్ర 1953 వ ర్యాంకు, ఎల్, అరుణ్కుమార్ 2353 వ ర్యాంకు, సి. హెచ్. సిద్దార్థ 2444 వ ర్యాంకు,పి.రాఘవీరారెడ్డి 2510 వ ర్యాంకు, కె.విశాల్ రెడ్డి 2557 వ ర్యాంకు, కె. రోహన్ ప్రీత్ 2643 వ ర్యాంకు, జె.హర్షవర్ధన్ 2908 వ ర్యాంకు, జి. లాహరి 2965 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.




1000 లోపు 05 ర్యాంకులు, 5000 లోపు 34 ర్యాంకులు మరియు 461 మంది విద్యార్థులు IIT (Adv) పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే IIT (Adv) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. 2023–24 విద్యా సంవత్సరములో 30 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక IIT లలో సీట్లు సాధించగ 66 మంది విద్యార్థులు వివిధ NITలలో సీట్లు సాధించారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన మరియు నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల మరియు అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలియజేయుచున్నాను. రాబోయే IIT (Adv) పరీక్షలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక IIT లలో సీట్లు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.

ప్రతి సంవత్సరము IIT మరియు NEET పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. IIT JEE (MAIN) - 2024 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను మరుయు వారి తల్లిదండ్రులను మన. స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

# పార్లమెంటు ఎన్నికల వేళ బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

**కారు దిగి హస్తం గూటికి చేరిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**గంగాధర మండలం మధురనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మేడిపల్లి సత్యం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 25: పార్లమెంట్ ఎన్నికల ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోయినిపల్లి ఎంపీపీ పర్లపల్లి వేణు గోపాల్, మాజీ డిసి ఎమ్మెస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, బోయినిపల్లి ఎంపిటిసి సంభ బుచ్చమ్మ లక్ష్మీరాజం, అనంతపల్లి ఎంపిటిసి కంకణాల వనజ పురుషోత్తం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, రంగి రేణుక తిరుపతి, కన్నం మధు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇడుగు అంజయ్య, గుడి శ్రీనివాస్ రెడ్డి, బొంగాని లక్ష్మి మల్లేశం, కందుల అరుణ గంగారెడ్డి , గండ్రెటి శ్రీనివాస్,కొత్తకొండ తిరుపతి, కొప్పుల స్వామి,మాజీ ఎంపిటిసి పిట్టల వనిత రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఎలకుర్తి భాగ్యలత శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రామంచ శ్రీనివాస్, ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు విలువ లేదని, పార్టీ కోసం పనిచేసిన వారిని నిర్లక్ష్యం చేసి, ప్యారాషూట్ నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేసినట్టు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, బోయినిపల్లి సింగిల్ విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట్ రామారావు, సతీష్ గౌడ్, ఎండి బాబు, సువిన్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు ఉపేందర్, కొంకటి శిరీష మధు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నామినేషన్




## హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కరీంనగర్ ఏప్రిల్ 25(వాయిస్ టుడే )కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ బాయ్ పటేల్, కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, మహిళా నాయకురాలు గంద్ర నళిని, కిరణ్ హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బండి సంజయ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.





## గుజరాత్ సీఎంకి స్వాగతం పలికిన గంగాడి కృష్ణారెడ్డి , ప్రతాప రామకృష్ణ

కరీంనగర్ ఏప్రిల్ 25(వాయిస్ టుడే )కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ నామినేషన్ కార్యక్రమం కోసం గురువారం కరీంనగర్ విచ్చేసిన గుజరాత్ ముఖ్యమంత్రి ఉపేంద్ర పటేల్ కి బిజెపి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ లతో పాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ లు హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం వారంతా గుజరాత్ ముఖ్యమంత్రి తో కలిసి కరీంనగర్ కలెక్టరేట్ వరకు వెళ్లారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయ కమిటీ నియామకం

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25( వాయిస్ టుడే): లోక్ సభ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో బూత్ స్థాయిలోప్రచారం నిర్వహించుటకు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, శాసనమండలి సభ్యులు బి.మహేశ్ గౌడ్ ఆదేశాల మేరకు 10 మందితో కూడిన ఒక సమన్వయ కమిటీని నియమించాము అని మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఈ కమిటీ సమన్వయకర్తగా నియమించడంతో పాటు సభ్యులుగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్, మాచర్ల ప్రసాద్, మల్లికార్జున రాజేందర్, ఆకారపు భాస్కర్ రెడ్డి,సయ్యద్ వాజుద్దిన్, నడిపెల్లి అశోక్ రావు, ఆరిఫ్ మహమ్మద్ నియమించారు. నగరంలోని 60 డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోను న్యాయ్ గ్యారంటీలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరే విధంగా కార్యాచరణ రూపొందించడంతోపాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహించే ప్రాచారంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారు అని తెలిపారు.

## మైనార్టీల హామీల అమలుపై తేదీలను ప్రకటిస్తావా?

### రేవంత్‌కు బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి సవాల్



హైదరాబాద్, ఏప్రిల్ 25: మైనార్టీలకు ఇచ్చిన హామీల అమలుపై తేదీని ప్రకటించే దమ్ము సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్నదా? అని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు మైనార్టీ డిక్లరేషన్ పేరుతో 13 హామీలను ఇచ్చారని, వాటిలో ఒక్క దాన్నీ ఇంత వరకు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కొండంత.. అమలు గోరంత అని ఎద్దేవా చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. అన్ని వర్గాలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని మండిపడ్డారు. రేవంత్ మంత్రివర్గంలో మైనార్టీ వర్గానికి చెందినవ్యక్తి ఒక్కరూ లేరని తెలిపారు. జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి, ఇంతవరకు వాటి ఊసే ఎత్తలేదని విమర్శించారు. మైనార్టీల బడ్జెట్‌ను రూ.4వేల కోట్లకు పెంచుతామని, చెప్పి అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప, ఏనాడూ ముస్లింలపై చిత్తశుద్ధి చూపలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ముస్లిం కుటుంబమైనా బాగుపడిందా? అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని మైనార్టీలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని విన్నవించారు.

## 'మంత్రి సీతక్కను బర్తరఫ్ చేయాలి'

### మావోయిస్టులకు మద్దతిచ్చేలా ఆమె కార్యకలాపాలు

### గవర్నర్, రాష్ట్రపతికి లేఖ రాసిన యాంటి టెర్రరిజం ఫోరం



సిటీబ్యూరో, ఏప్రిల్ 25: మవోయిస్టులకు మద్దతునిచ్చేలా కార్యకలాపాలు సాగిస్తున్న మంత్రి సీతక్కను బర్తరఫ్ చేయాలని గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్టు యాంటి టెర్రరిజం ఫోరం చైర్మన్ డాక్టర్ రావినూతల శశిధర్ గురువారం తెలిపారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో జరిగిన పోలీసు ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టు నాయకుడు సుధాకర్ అలియాస్ శంకరన్న గ్రామానికి మంత్రి వెళ్లి మావోయిస్టులకు నివాళులర్పించారని ఆరోపించారు. మాజీ నక్సలైట్ , పోలీసులకు లొంగిపోయి ఎమ్మెల్యేగా ఎన్నికైన సీతక్క ప్రస్తుతం మంత్రి పదవిలో ఉండి ప్రభుత్వ రహస్యాలు మావోయిస్టులకు చేర్చే అవకాశం ఉందన్నారు. కేంద్ర హోంశాఖ, రాష్ట్రపతికి కూడా మంత్రి సీతక్క వ్యవహారశైలిపై లేఖలు రాసినట్టు వివరించారు.

## సివిల్ సర్వెంట్లకు పవర్, దయ అవసరం : గవర్నర్



హైదరాబాద్, ఏప్రిల్ 25: సివిల్ సర్వెంట్లుకు అధికారం, ఇతరుల పట్ల దయ కలిగి ఉండాలని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. గురువారం హైదరాబాద్ సంస్కృతి హాల్‌లో ఇన్‌స్పైర్2024 పేరిట కార్యక్రమం నిర్వహించారు. దీనికి గవర్నర్ హాజరై, ఇటీవల విడుదలైన 2023 సివిల్ సర్వీస్ ఎగ్జామ్ టాప్ ర్యాంకర్లతో సమావేశమయ్యారు. పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. టాపర్లతో పాటు వారి కుటుంబాలను గవర్నర్ సన్మానించారు. కార్యక్రమంలో రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఉన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినికి నిరసన సెగ

### కష్టపడ్డా గుర్తింపు ఇస్తలేరు.. కొత్తగా వారిని పిలుస్తున్నరు

### రాయపర్తిలో కార్యకర్త ఫైర్



రాయపర్తి, ఏప్రిల్ 25: కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి కాకుండా, కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలానికి చెందిన పార్టీ కార్యకర్త షాజహాన్ స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని నిలదీశారు. మోసం చేస్తున్న వారిని పక్కన పెట్టుకుంటున్నారని, మొదటి నుంచి ఉన్న వారిని దూరం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమ కుటుంబానికి చెందిన రూ.1.20 కోట్ల భూమి పోయిందని, అయినా పార్టీని పట్టుకుని ఉంటున్నామని, అయినా గుర్తింపు ఇవ్వడం లేదని షాజహాన్ ఆవేదన వ్యక్తం చేశారు. మోసం చేసి భూమి కొన్న వ్యక్తికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్వీకుల నుంచి వచ్చిన తమ భూమిని మోసం చేసిన వారిని దూరం పెట్టాలని వేడుకొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వనజారాణికి ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశ్నించారు. మొదటి నుంచి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి చెప్పిన మాటలకు ఇప్పుడు జరుగుతున్న వాటికి పొంతన లేదని షాజహాన్ ఎమ్మెల్యేపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యకర్త నిలదీయడంతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తెల్లమొహం వేశారు.




## సెల్యూట్ కరీంనగర్ సీపీ

### పేద ప్రజలకు అండగా కరీంనగర్ పోలీస్

### సిపి అభిషేక్ మహంతి చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 25( వాయిస్ టుడే): పేద ప్రజలకు అండగా నిలిచిన కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి మేలు మరువలేమని కొత్తపెల్లి మండలం రేకుర్తి షేకాఅభి కాలనీలో షేకాభికాలని వాసులు, కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా, కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షుడు భూతం నాగరాజుతో కలిసి సిపి అభిషేక్ మహంతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హ్యాట్సాఫ్ కరీంనగర్ పోలీస్ అంటూ ప్రశంసలు కురిపిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా మాట్లాడుతూ రేకుర్తి గ్రామ షేకాభి కాలనీ మైనార్టీల ఇండ్లును గత సంవత్సరం క్రితం టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ముఖ్య అనుచరులు బుల్డోజర్లు పెట్టి అమాయకులైన పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని అన్నారు. ఈ సమస్యపై గత సంవత్సరం కాలం పాటు తమ టీం సభ్యులతో కలిసి పేద ప్రజల పక్షాన నిలబడి ఎంతో పోరాటం చేశామా చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలపై ప్రజలు తీర్పు ఇచ్చి ప్రజల ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు అన్నారు దాంతో కరీంనగర్ జిల్లా పోలీస్ అధికారిగా అభిషేక్ మహంతిని నియమించగా, షేకాబీ కాలనీవాసులు ఇండ్లను కూల్చివేశారు అంటూ ఫిర్యాదు చేశారు. దాంతో సిపి వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేయించి బాధ్యులైనపై నలుగురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. షేకాబీ కాలనీవాసులు మాట్లాడుతూ తమకు ఇలాంటి నీతి నిజాయితీ గల పోలీసు ఆఫీసర్ దొరకడం తాము చేసుకున్న అదృష్టమని సిపి అభిషేక్ మహంతి పై ప్రశంసలు కురిపించారు. అలాగే తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా టీం సభ్యులతో కలిసి సంవత్సరం క్రితం నుండి తమ పక్షాన నిలబడి ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన వాటికి లొంగకుండా రాత్రంతా పగలనకుండా తమ కోసం ఎంతో కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ ఇండ్లను అన్యాయంగా కూల్చిన దుండగులు అరెస్ట్ అవ్వడంతో తమకు న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందన్నారు.తప్పకుండా దీనిపై పోరాటం చేసి విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



# బండి సంజయ్ నామినేషన్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ

### తెలంగాణ తల్లి విగ్రహం నుండి బైకు ర్యాలీతో బయలుదేరిన జాక్కుల తిరుపతి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 24 (వాయిస్ టుడే ) వేములవాడ రూరల్ మండలం నుండి బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జక్కుల తిరుపతి పిలుపు మేరకు మండలంలోని బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు అందరూ కలిసి వేములవాడ తెలంగాణ తల్లి విగ్రహం నుండి బండి సంజయ్ నామినేషన్ కు మద్దతుగా ర్యాలీగా వెళ్లారు ఈసందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుచు నరేంద్రమోదీ అభివృద్ధి చూసి ప్రజలు బీజేపీకి పట్టం కట్టనున్నారని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పరిస్థితి లో ఉందని నరేంద్రమోదీ కరోనా కష్ట కాలం నుండి బీద మధ్యతరగతి ప్రజలకు మనిషికి 6 కెజిల చొప్పున నిరంతరాయంగా ఇప్పటికి బియ్యం పంపుచున్నదని కరోనా టీకాలు ఇచ్చి భారతదేశాన్ని కాపాడడాని వన్డే భారత్ రైలు ఏర్పాటు చేశారు కాంగ్రెస్ కు అభ్యర్థులు లేక ఎవరినో ఒకర్ని పెట్టారని బండి గెలు కాయం అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో చేట్టిపల్లి రవికిషోర్ జంగం వంశీ, గోపు ప్రవీణ్, సుంకరి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

